మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | శనివారం | 13.06.2026 | సంపుటి : 01 | సంచిక : 158 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 13.06.2026 | Volume : 01 | Issue : 158 | Pages : 12 | Cost : 2/- |

## శాంతిభద్రతల కారణంగానే
# పవన్ సభకు నిరాకరణ
### - తెలంగాణలో ఎవరైనా రాజకీయం చేసుకోవచ్చు

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పక్కా తెలంగాణ ద్రోహి
- తెలంగాణ కోసం ఏ ఒక్క మంచి పని చేయలేదు
- కెటిఆర్ చెప్పినట్లల్లా ఢిల్లీలో డ్రామాలు ఆడుతున్నాడు
- హిట్లర్ ఆదర్శమని ఎవరైనా చెబుతారా
- మీనాక్షి సీట్ చోరీకి బిజెపి కుట్ర రాజకీయాలు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్
- ఢిల్లీలో కాంగ్రెస్ నేత రాహుల్‌తోనూ భేటీ



**న్యూఢిల్లీ,జూన్ 12 :** తెలంగాణకు వచ్చేందుకు.. వెళ్లేందుకు.. పోటీ చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరు ఎక్కడైనా రావచ్చు..పోవచ్చన్నారు. ఇందుకు పవన్ కళ్యాణ్ అతీతుడు కాదన్నారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే.. పవన్ కల్యాణ్‌పై తమ మంత్రులు మాట్లాడారన్నారు. తెలంగాణకు వచ్చివెళ్లేందుకు.. పోటీ చేసేందుకు పవన్‌కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే పవన్ విషయంలో మా మంత్రులు స్పందించారు. శాంతిభద్రతల కారణంతోనే ఆయన సభకు అనుమతి ఇవ్వలేదు. ఏపీలో చాలాసార్లు జగన్ సభలకు అనుమతి ఇవ్వలేదు. ఎందుకు అనుమతి ఇవ్వలేదో పవన్‌కల్యాణ్ చెప్పాలన్నారు. తనకు హిట్లర్ ఆదర్శం అని తానెప్పుడూ చెప్పలేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్నవారు ఎవరైనా.. హిట్లర్ తమకు ఆదర్శం అని చెబుతారా? అని ప్రశ్నించారు. పార్టీ అధిష్ఠానంతో మిగతా2లో...

## యధాతథంగా సింగరేణి
# మెడికల్ బోర్డు

- పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించండి
- అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్,జూన్ 12 :** సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. త్వరలోనే సింగరేణి మెడికల్ బోర్డును యథావిధిగా ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. మెడికల్ బోర్డును పారదర్శకంగా, వివాదరహి తంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ బోర్డులో అక్రమాలు, మధ్యవర్తిత్వానికి తావులేకుండా కఠిన చర్యలు మిగతా2లో...

## రాజ్యసభకు 24మంది ఏకగ్రీవ ఎన్నిక
### - విజేతల జాబితాలో ఖర్గే, తరుణ్ చుగ్



**న్యూఢిల్లీ,జూన్ 12:** రాజ్యసభకు ఈనెల 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా దీనికి ముందే పోటీ లేకుండా 24 మంది పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ తదితరులు మిగతా2లో...

## సంక్షేమ శాఖలో అవినీతి
# అంతా అబద్ధం

- నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనన్న మంత్రులు
- హరీష్ రావు లాగా అవినీతి తమకు తెలియదని ఖండన



**సిద్ధిపేట,జూన్ 12:** సంక్షేమ శాఖలో అవినీతి జరిగినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. తమ శాఖల్లో తప్పు జరిగిందనేందుకు ఎలాంటి విచారణకు అయినా తాము దేనికైనా సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా తాను, మైనార్టీ శాఖ మంత్రిగా అజారుద్దీన్, ఎస్సీ, ఎస్టీ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ ఉన్నామని పేర్కొన్నారు. మైనార్టీ, బీసీ, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖల్లో పారదర్శకంగా మంత్రులుగా సంబంధం లేకుండా ప్రిన్సిపాల్ మిగతా2లో...

## సర్ ప్రక్రియ ..
# ఓ భూతం లాంటిది

చట్టం ముసుగులో దెబ్బకొట్టే యంత్రం

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం,జూన్ 12 :** ఎస్ఐఆర్ సర్ అనేది భయంకరమైన ఒక భూతమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివర్ణించారు. చట్టం అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్ అని తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. మిగతా2లో...

## భారత నావికుల మృతిపై
# స్పందించని ప్రధాని
### - అమెరికాకు లొంగిపోయాడంటూ రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ,జూన్ 12 :** గతవారం అమెరికా బలగాలు ఒమన్ తీరం వద్ద ఉన్న 'సెట్టెబెల్లో' నౌకపై చేసిన దాడిలో ముగ్గురు భారతీయ నావికులు మృతి చెందారు. ఈ ఘటనపై ప్రధాని మౌనం వహించడంపై శుక్రవారం లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆగ్రహం మిగతా2లో...



## మీనాక్షికి సుప్రీంలో
# దక్కని ఊరట

నామినేషన్ తిరస్కరణపై పిటిషన్ కొట్టివేత

ఎన్నికలయ్యాక హైకోర్టును ఆశ్రయించాలని సూచన

**న్యూఢిల్లీ,జూన్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజ్యసభ ఎన్నికల నామినేషన్ తిరస్కరణ వ్యవహారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌కు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ బరిలో నిలిచిన ఆమె నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ప్రస్తుతం ఎన్నికల పక్రియ కొనసాగుతు న్నందున, ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని కోర్టు స్పష్టం చేసింది. నామినేషన్ తిరస్కరణపై అభ్యంతరాలు ఉంటే ఎన్నికల పక్రియ ముగిసిన తర్వాత నిబంధనల ప్రకారం 'ఎన్నికల పిటిషన్' దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేస్తూ, మీనాక్షి మిగతా2లో...

## పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలు

- రష్యాతో చమురు కోనుగోళ్లను సమర్థించిన జైశంకర్
- అమెరికా సుంకాల విధింపులో నైతికత లేదన్న మంత్రి




## రేవంత్ రెడ్డి నియంత పాలనకు
# రోజులు దగ్గర పడ్డాయి

● ఇతర రాష్ట్రాల్లోలాగే తెలంగాణలోనూ కాంగ్రెస్ ఖతం ● కాంగ్రెస్ పార్టీకి ఈసారి డిపాజిట్లు కూడా దక్కవు ● సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జోస్యం



# శాంతిభద్రతల కారణంగానే పవన్ సభకు నిరాకరణ

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన సమావేశంలో మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీలో తనను ఆయనే కౌగిలించుకున్నారని .. తాను కౌగిలించుకోలేదని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాటిస్తున్నారని విమర్శించారు. పలు ప్రాజెక్టులకు నిధులు విడుదల కాకపోవడానికి కిషన్‌రెడ్డే కారణమని మరోమారు కుండబద్దలు కొట్టారు. రీజినల్ రింగ్ రోడ్డుకు కూడా కిషన్‌రెడ్డి అడ్డుపడ్డారని గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్ర సీఎంతో కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రధానితో ఒక్కసారైనా మాట్లాడారా అని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎక్కడైనా తెలంగాణకు అనుకూలంగా మాట్లాడినట్లు నిరూపించాలన్నారు. ఎవరి వద్ద వ్యతిరేకంగా మాట్లాడారో వాళ్లే నాకు చెప్పారు. పోలవరం కోసం 5 మండలాలను ఏపీలో కలిపారు. అదేరీతిలో తెలంగాణ కోసం మహారాష్ట్ర నుంచి 1500 ఎకరాలు సాధించలేరా? మహారాష్ట్రను ఒప్పించే వరకు క్యాబినెట్ సమావేశానికి రానని కిషన్‌రెడ్డి, రాజీనామా చేస్తామని 8 మంది భాజపా ఎంపీలు చెప్పలేరా?ఆ పార్టీ ఎంపీలు గట్టిగా అడిగితే రాష్ట్రానికి నిధులు వస్తాయి కదా! రీజినల్ రింగ్ రోడ్డు ను కూడా కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారు. కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. గాడ్సేనే కాదు.. కిమ్‌ను కూడా బీజేపీ ఆదర్శంగా తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. బీజేపీకి తెలిసింది ఓట్ చోరీ.. లేకపోతే సీట్ చోరీ అని ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్‌లో సంఖ్యాబలం లేకపోయినా మూడో అభ్యర్థిని నిలబెట్టినప్పుడే బీజేపీ దుర్బుద్ధి బయటపడిందన్నారు. మీనాక్షి నామినేషన్ తిరస్కరణ అప్రజాస్వామిక చర్య అని అభివర్ణించారు. ఆమె నామినేషన్ తిరస్కరణ అత్యంత బాధాకరమన్నారు. మీనాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదని స్పష్టం చేశారు. మహిళా వ్యతిరేకి బీజేపీ అని సీఎం రేవంత్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) భాజపా కార్యకర్తలా వ్యవహరించారని విమర్శించారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌ను భాజపా ఆదర్శంగా తీసుకుందని.. ఆ పార్టీ నేతలు ఆయనలా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఉత్తర కొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయని, ఫలితాలు మాత్రం అధ్యక్షుడు చెప్పిన విధంగా వస్తాయన్నారు. ఇదిలావుంటే ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌తో సిఎం రేవంత్ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగానే అయనను కలిసినట్లు తెలిసింది.

# సంక్షేమ శాఖలో అవినీతి అంతా అబద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సెక్రటరీ సవ్యసాచి ఘోష్‌కు తాము నిర్ణయాధికారం ఇచ్చామని గుర్తు చేశారు. అయితే అవినీతి జరిగిందంటూ హరీశ్ రావు అవగాహన లేకుండా మాట్లాడి ఆయన.. తన స్థాయిని తగ్గించుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో చేసిన విధంగా అవినీతి జరుగుతుందనే భావనలో ఆయన ఉన్నట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. మంత్రులు అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ పక్షాన చెబుతున్నానని.. సంక్షేమ శాఖల్లో అవినీతి జరిగిందని రుజువు చేస్తే దేనికైనా సిద్ధమన్నారు. పేదలకు విద్య, నాణ్యమైన ఆహారం అందాలనే ఆలోచన తమకు ఉందని తెలిపారు. అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఖండించారు.

ఈ అవినీతిపై చర్చించేందుకు మీరే డేట్ టైమ్ ఫిక్స్ చేయండి.. చర్చిద్దామంటూ హరీశ్ రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ విసిరారు. గురుకుల విద్యార్థుల షూస్, యూనిఫాం, బుక్స్ టెండర్‌లో రూ. 2 వేల కోట్ల అవినీతి జరిగిందన్న హరీష్ రావు ఆరోపణలను తాను ఖండిస్తున్నట్లు చెప్పారు. తాము జాతీయ స్థాయిలో టెండర్లు పిలిచామని గుర్తు చేశారు. మొత్తం టెండర్ విలువే రూ. 687 కోట్లు అని వివరించారు. రూ. 2 వేల కోట్ల అవినీతి జరిగిందని హరీశ్ రావు పచ్చి అబద్దాలు చెప్పారని మండిపడ్డారు. వారు అవినీతి చేసినట్లే తాము చేశామని అనుకుంటున్నారా? అంటూ బీఆర్ఎస్ నేతను మంత్రి సూటిగా ప్రశ్నించారు. ఏడు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ కోసం తాము మంచి ఆలోచన చేస్తే హరీశ్ రావుకు అక్కసు ఎందుకు? అని ప్రశ్నించారు. మీరు గురుకులాలకు ఒక్క కొత్త భవనం అయినా నిర్మించారా?.. ఎస్సీ విద్యార్థుల కోసం ఒక్క హాస్టల్ భవనం అయినా కట్టించారా? అని హరీశ్ రావుకు ఈ సందర్భంగా ప్రశ్నలు సంధించారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ హరీశ్ రావుకు స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థలకు కూడా కొంత శాతం ప్రొక్యూర్‌మెంట్‌కు అవకాశం ఇచ్చామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు.

# మీనాక్షి వ్యవహారంపై సిట్ వేయగలరా?

**ఉప్పందించిన కాంగ్రెస్ నేత ఎవరో గుర్తించండి**

**రేవంత్‌కే ఫ్యూచర్ లేదు..ఇక ఫ్యూచర్ సిటీ ఎక్కడ**

**మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



**హైదరాబాద్,జూన్ 12 :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిదానికి సిట్ వేస్తుంది కదా.. ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ అంశంపైన కూడా సిట్ వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మీనాక్షి నటరాజన్‌ను రాజ్యసభకు వెళ్లకుం డా అడ్డుకున్న అంశంపై ఆయన స్పందించారు. బీజేపీలో ఎవరికి ఫ్రెండ్స్ ఉన్నారో మీనాక్షి నటరాజన్ అంటే ఎవరికి కోపం ఉందో వాళ్లే కేసు గురించి ఎన్నికల కమిషన్‌కు చెప్పి ఉంటారన్నారు.మీడియాతో కేటీఆర్ చిట్ చాట్‌లో తన అభిప్రాయాలను వెల్లడించా రు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న 'బ్లాక్ షీప్' ఎవరో కనుక్కోవాలి. కాంగ్రెస్ పార్టీ అంటేనే కంపు. అలాంటి కాంగ్రెస్ కంపులో ద్రోహాల పార్టీ అంశంలో మమ్మల్ని ఎందుకు లాగుతున్నారు? మీనాక్షి నటరాజ న్ అంటే పడని వారే ఈ పని చేశారు. మీనాక్షి నటరాజన్‌కి తెలంగాణ కాంగ్రెస్‌లో ఎవరు వ్యతిరేకులో ప్రజలందరికీ తెలుసన్నారు. ముమ్మాటికీ ఆయన చేసిన పనినే ఇది. కాంగ్రెస్ పార్టీనే కుట్రలు చేసుకొని అందులో ప్రతిపక్షాలను ఎందుకు లాగుతున్నారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో పదవులు, డబ్బులకే వస్తున్నాయని షబ్బీర్ అలీ చెప్పినందుకు అభినంద నలు. షబ్బీర్ అలీ ఇప్పటికైనా ఉన్న వాస్తవాన్ని ప్రజల ముందు గట్టిగా చెప్పారు. అసలు గతంలో పీసీసీ పదవిని పైసలకు అమ్ముకున్నది కాంగ్రెస్ పార్టీనే కదా! ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవిని కూడా డబ్బులకే అమ్ముకున్నదని ఆరోపించారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి కూడా డబ్బులు పెట్టి పదవి కొనుక్కున్న వ్యక్తే కదా! రేవంత్ రెడ్డి పేమెంట్ కోటా సీటు అన్న విషయం అందరికీ తెలుసు. ప్రతి నెలా డబ్బుల మూట పంపితేనే ఆయన పదవి ఉంటుంది. రేవంత్ రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు, రెన్యూవల్ సీఎం అని అందరికీ తెలుసు. కాబట్టి, షబ్బీర్ అలీ చెప్పిన మాటలు ముమ్మాటికీ వాస్తవమన్నారు. ఎయిర్ పోర్టు మెట్రో పూర్తయితే ఇంత ట్రాఫిక్ ఉండదు, కానీ ఆ ప్రాజెక్టు రేవంత్ రెడ్డి ఆపేశాడని ఆరోపించారు. ఉన్న నగరాన్ని గాలికి వదిలేసి ఫ్యూచర్ సిటీ అనడం ఏంటి? సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ అని ఊహల్లో బతుకుతున్నాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌ను మరింతగా అభివృద్ధి చేస్తే సరిపోతుందన్నారు. రేవంత్ రెడ్డికే ఫ్యూచర్ లేదు ఇంకా ఫ్యూచర్ సిటీ ఎంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అసమర్థ పాలనతో రాష్ట్రం 40 ఏండ్లు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి ఒక్క వర్షానికే నగరం చెరువులను తలపించిందన్నారు. దీనికి రేవంత్ రెడ్డి చేతకాని తనమే కారణమన్నారు. ఎక్కడో ఒకచోటు ఒకటి రెండు చెరువులు బాగు చేసి గొప్పలు చెప్పుకుంటు న్నరు. కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వందల చెరువులను సుందరీకరించామని గుర్తు చేశారు. ఇకనైనా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. జులైలో కేంద్రం మళ్లీ డీలిమిటేషన్ బిల్లు తెస్తుందని మాకు సమాచారం ఉందన్నారు. దేశం మొత్తం కాకున్నా.. తెలంగాణ, ఏపీలో నియోజకవర్గాల సంఖ్య పెంచాలన్నారు. జమిలి ఎన్నికల విషయంలో ఏం జరు గుతుందో చూడాలి. డీలిమిటేషన్లో దక్షిణాదికి ఉన్న 24 శాతం వాటా తగ్గితే ఊరుకునేది లేదని హెచ్చరిం చారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలను శిక్షిస్తామంటే ఎలా? దేశాభివృద్ధికి దోహదపడే రాష్ట్రాలకు అన్యాయం చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు.

# సర్ ప్రక్రియ .. ఓ భూతం లాంటిది

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు ముందు ఓటు మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. గ్రామంలో ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ బూత్ లెవల్ ఏజంట్లకు ఆయన స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగిస్తారని బూత్ లెవల్ ఏజంట్లను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రాంతాల్లో ఓటర్ లిస్టు పేరుతో ఓట్లు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ద్వారా రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను కేంద్రం ఓడించిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఓట్ల తొలగింపును తిప్పి కొట్టాల్సిన బాధ్యత బీఎల్ఏలదేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న అభిమానం కాపాడుకుంటే చాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ లబ్ధి పొందాలని చూస్తే.. దానిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలి?పారు. రాజ్యసభ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్‌కు టికెట్ ఇస్తే బీజేపీ గెలవదని తెలిసి కూడా ఆ పార్టీ అభ్యర్థిని పెట్టిందని చెప్పారు.

తెలంగాణాలో ఎఫ్ఐఆర్ ఉందని అన్యాయంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఇంతకు ముందు ఓట్లు దొంగిలించారని.. ఇప్పుడు సీట్లు దొంగిలించారని బీజేపీ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. సీబీఐ, ఈడీ పేరుతో గెలిచిన వారిని.. వారి వైపు తిప్పుకునేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చూస్తుందని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మనమందరం అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు మంత్రి పొంగులేటి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుడిలా కష్టపడి ఓటు పోగొట్టకుండా జాగ్రత్త పడాలని బీఎల్ఏలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

# యధాతథంగా సింగరేణి మెడికల్ బోర్డు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలని స్పష్టం చేశారు. కొత్త బొగ్గు బ్లాకులను సాధించి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

శనివారం మంచిర్యాలలో 335 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారానికి న్యాయ నిపుణుల సలహాలతో ముందుకు సాగుతున్నామని భట్టి చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో మొత్తం 2,657 ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ఇందులో 2,102 కారుణ్య నియామకాలు, 555 ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీ చేశామన్నారు.

కారుణ్య నియామకాల కోసం వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచినట్లు వెల్లడించారు. 40 వేల మంది సింగరేణి ఉద్యోగులకు రూ. 1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు.

ఉద్యోగుల కోసం రూ. 10 లక్షల ఉచిత సహజ మరణ బీమా అమలు చేస్తున్నామని వెల్లడించారు. కాంట్రాక్టు కార్మికులకు రూ. 40 లక్షల ప్రమాద బీమాతో పాటు బోనస్ చెల్లిస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పారు.

గత రెండేళ్లలో సింగరేణి కార్మికులకు రూ. 1,500 కోట్ల లాభాల వాటాను పంపిణీ చేసినట్లు తెలిపారు. సింగరేణి ఆస్పత్రులను ఆధునికీకరిస్తున్నామని, గోదావరిఖనిలో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# రాజ్యసభకు 24మంది ఏకగ్రీవ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. మొత్తం 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వీటిలో 24 స్థానాలకు ఫలితాలు ప్రకటించారు. గెలుపొందిన అభ్యర్థులకు విన్నింగ్ సర్టిఫికేట్లను రిటర్నింగ్ అధికారులు అందజేశారు. రాజ్యసభలో ఎన్డీయే సంఖ్యాబలం 16 కాగా, తాజాగా మరో ముగ్గురు గెలవడంతో ఆ బలం 19కి చేరింది. కాంగ్రెస్ 5 సీట్లు గెలుచుకోగా, నాలుగు సీట్లు ఇంతకు ముందే ఆ పార్టీకి ఉన్నాయి. దీంతో రాజ్యసభలో కాంగ్రెస్‌కు ఒక సీటు మాత్రమే పెరిగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో 3 సీట్లు కోల్పోయింది. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతాదళ్ సైతం తన సీట్లు బీజేపీకి కోల్పోయింది. బీజేపీ అభ్యర్థి దేబాశిష్ సమంతరాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమంతరాయ్ మే 26న బీజేడీ రాజ్యసభ పదవి వదిలి బీజేపీలో చేరారు. తిరిగి బీజేపీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే నాలుగు సీట్లు గెలుచుకోగా, గుజరాత్‌లోని నాలుగు సీట్లను కూడా ఎన్డీయే ఎగరేసుకుపోయింది. అయితే కర్ణాటకలో కాంగ్రెస్ 3 సీట్లు గెలుచుకోగా, బీజేపీ ఒక సీటు దక్కించుకుంది. మధ్యప్రదేశ్‌లోని మొత్తం 3 సీట్లు, రాజస్థాన్‌లోని 3 సీట్లలో రెండు సీట్లు బీజేపీ గెలుచుకుంది. అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్‌లోని ఒక్కో స్థానాన్ని బీజేపీ దక్కించుకుంది. మేఘాలయలో ఎన్డీయే భాగస్వామి అయిన ఎన్‌పీపీ అక్కడి ఏకైక స్థానాన్ని గెలుచుకుంది. మహారాష్ట్ర, ఒడిశాలోనూ ఒక్కోసీటును ఎన్డీయే దక్కించుకోగా, తమిళనాడులోని ఏకైక స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది.

# పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలు

**న్యూఢిల్లీ,జూన్ 12:** యూరప్ అందించే ఆయుధాలతో ఇండియాపై దాడులు జరుగుతున్నాయని, కానీ, యూరప్‌పై దాడులకు ఇండియా ఆయుధాలు అందించడం లేదని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జైశంకర్ విమర్శించారు. రష్యా నుంచి ఇండియా చమురు కొనుగోలు చేయడాన్ని వెస్టర్న్ కంట్రీస్ వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై ఇండియా తరఫున జైశంకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫిన్లాండ్‌లో జరుగుతున్న కుల్టూరంటా టాక్స్ కార్యక్రమంలో జైశంకర్ శుక్రవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా రష్యా నుంచి ఇండియా చమురు కొనుగోలు, యూరప్ దేశాల అభ్యంతరంపై మాట్లాడారు. రష్యా నుంచి ఇండియా చమురు కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఉక్రెయిన్‌పై దాడులు చేస్తున్న రష్యా నుంచి ఇండియా చమురు ఎలా కొంటుందని యూరప్ దేశాలు ప్రశ్నిస్తున్నాయి. దీనిపై జైశంకర్ ఘాటుగా స్పందించారు. యూరప్ దేశాల నైతికతపై ప్రశ్నించారు. యూరప్ దేశాలు ఆయుధాలు అందిస్తుంటే, ఇండియాపై దాడులు జరుగుతున్నాయన్నారు. అలాంటి దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలును ప్రశ్నించే అర్హత లేదన్నారు. అందుబాటు ధరలు, లభ్యతను బట్టి ఇండియా తన అవసరాలకు అనుగుణంగా చమురు కొనుగోలు చేస్తుందని చెప్పారు. రష్యా నుంచి చమురు కొనే యూరప్ దేశాలు మిడిల్ ఈస్ట్ నుంచి ఆయిల్ కొనడం వల్ల రష్యా చమురు భారీగా మిగులుతోందని, దీంతో తాము ఆ దేశం నుంచి ఆయిల్ కొంటున్నామని వివరించారు.గతంలో రష్యా నుంచి చమురు ఇండియా చమురు కొనుగోలును అమెరికా కూడా ప్రోత్సహించిందన్నారు. ఇండియాకు వ్యతిరేకంగా ఉన్న దేశాలకు యూరప్ దశాబ్దాలుగా ఆయుధాలు సరఫరా చేస్తోందని గుర్తు చేశారు. యూరప్ చాలా ఏళ్లుగా అమ్ముతున్న ఆయుధాలతోనే ఇండియాపై దాడి జరుగుతోందని చెప్పారు. అయితే, యూరప్‌పై దాడులకు మాత్రం భారత్ ఎలాంటి ఆయుధాలు అందించడం లేదన్నారు. యూరప్ ఆయుధాలు కూడా ఇండియాపై దాడికి రాకూడదన్నారు.

# భారత నావికుల మృతిపై స్పందించని ప్రధాని

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. కాగా, 'అంతర్జాతీయ జలాల్లో మూడు నౌకలపై అమెరికా జరిపిన దాడుల్లో మూడు రోజుల్లోనే ముగ్గురు భారతీయులు మరణించారు. అమెరికాకు లొంగిపోయిన మన ప్రధాని మాత్రం ఇప్పటివరకు ఈ ఘటనపై ఒక్కమాట కూడా మాట్లాడలేదు. ఏదైనా విదేశీ శక్తి ఒక భారతీయుడిని హత్య చేసినప్పుడు ప్రధాని స్పందించాలి. కానీ, ఆయన ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం దురదృష్టకరం. మన నావికుల్ని హత్య చేసిన కొద్దిరోజులకే.. అంటే వచ్చేవారమే జి7 సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో మోడీ గారు చిరునవ్వు చిందిస్తూ.. ఆలింగనం చేసుకుంటూ.. ఒప్పందాలపై సంతకాలు చేస్తారు. కానీ చనిపోయిన ఈ ముగ్గురు భారతీయుల గురించి మాత్రం ఆయన ఒక్కమాట కూడా మాట్లాడరు. తమ ప్రాణాలను బలిగొన్న వారిని ఎదిరించే ధైర్యం గానీ, శక్తి గానీ లేని ఒక లొంగిపోయిన ప్రధానమంత్రి 'భారతమాత' బిడ్డలను రక్షించలేరు' అని మోడీ తన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో మోడీని తీవ్రంగా విమర్శించారు.

# రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

**కరీంనగర్,జూన్ 12:** రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్ రావు హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా అదే జరగబోతోందని అన్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. . సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ. 100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అందాల పోటీల కోసం మరో రూ. 100 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి మూటలు పంపటానికి నగదు ఉంటుందని, కానీ విద్యార్థులు, రైతులకు ఇవ్వటానికి మాత్రం డబ్బులు ఉండవా అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు చురకలంటించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపి రైతుబంధు నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. ఇప్పుడు సీఎం రేవంత్‌కు ఏమైందని ప్రశ్నించారు. మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు.

# మీనాక్షికి సుప్రీంలో దక్కని ఊరట

(మొదటి పేజీ తరువాయి)

నటరాజన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసుపై కీలక విచారణ జరిపింది. మీనాక్షి నటరాజన్ తరఫున కోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ బలమైన వాదనలు వినిపించారు. ఆమెపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని, ఒక ప్రైవేట్ ఫిర్యాదుకు సంబంధించిన అంశాన్ని కోర్టు ఇంకా పరిగణనలోకి కూడా తీసుకోలేదని సింఘ్వీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఆ వ్యవహారంలో కేవలం నోటీసు మాత్రమే ఇచ్చారని, అలాంటప్పుడు క్రిమినల్ కేసుల వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదనే ప్రశ్నే ఉత్పన్నం కాదని ఆయన వాదించారు. రిటర్నింగ్ అధికారి చట్ట విరుద్ధంగా, అత్యంత ఏకపక్షంగా వ్యవహరించి నామినేషన్‌ను తిరస్కరించారని కోర్టుకు విన్నవించారు. అయితే, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మైలురాయి లాంటి తీర్పులను ఉటంకించిన ధర్మాసనం, ఎన్నికల ప్రక్రియ మధ్యలో కోర్టులు జోక్యం చేసుకోలేవని తేల్చి చెప్పింది. రిటర్నింగ్ అధికారి నిర్ణయంపై ఇప్పుడు స్టే ఇవ్వలేమని, బాధితులు ఎన్నికల అనంతరం తగిన హైకోర్టును ఆశ్రయించడమే ఏకైక మార్గమని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీసుకున్న ఈ నిర్ణయంతో మీనాక్షి నటరాజన్‌కు ప్రస్తుతానికి న్యాయపరమైన ఉపశమనం లభించనట్లయింది.

# ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సభను విజయవంతం చేయండి

**● ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్.**



**గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి జూన్ 12**సింగరేణిలో కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొంది,మెడికల్ పరీక్షలు పూర్తి చేసుకుని నియామక పత్రాల కోసం ఎదురుచూస్తున్న దాదాపు 400 మంది అభ్యర్థులకు నియామక పత్రాల జారీతో పాటు,మెడికల్ బోర్డు అంశంపై శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శ్రీరాంపూర్ పర్యటన సందర్భంగా నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు.ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఆర్జీ త్రీ,ఓసీపి వన్ ఆపరేషన్స్ సైట్ ఆఫీస్ ప్రాంతంలో ఉదయం మొదటి షిఫ్టు కార్మికులతో ఐఎన్టియుసి నాయకులు యం.ప్రభాకర్ రెడ్డి,సయ్యద్ సలీం,చంద్రమౌళి,నరేష్ కుమార్,చంద్రయ్య,జంజర్ల తిరుపతి,గంధం శ్రీనివాస్, రవికుమార్ తదితరులతో కలిసి గేటు మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి ఫలితంగా సింగరేణిలో కారుణ్య నియామకాల డిపెండెంట్ ద్వారా ఉద్యోగాలు పొంది మెడికల్ పరీక్షలు పూర్తిచేసి నియామక పత్రాల కోసం ఎదురుచూస్తున్న దాదాపు 400 మందికి నియామక పత్రాలు జారీతో పాటు మెడికల్ బోర్డు అంశంపై కూడా శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్,ప్రేమ్ సాగర్ రావు తదితర కోల్ బెల్ట్ శాసనసభ్యులతో శ్రీరాంపూర్ ఏరియా మంచిర్యాలలోని పద్మనాయక కల్యాణ మండపంలో నిర్వహించే భారీ బహిరంగ సమావేశంలో ప్రకటించనున్నారని తెలిపారు.ఈ సభలో ఆరు గ్యారంటీల అమలు,మెడికల్ బోర్డు పునఃప్రారంభం, కార్మికుల సొంతింటి కల సాకారం,పెర్క్స్ పై ఐటీ మాఫీ,మారుపేర్ల మార్పు తదితర పెండింగ్ అంశాలపై పరిష్కార దిశకు ఆశాభావం వ్యక్తమవుతుందని అన్నారు. కావున సభను విజయవంతం చేయడానికి సింగరేణి కార్మిక వర్గం,కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరుకావాలని గడ్డం తిరుపతి యాదవ్ కోరారు.

# ఉపాధి 'హామీ'.. అక్రమార్కులకు 'ఆదాయ' మార్గం...?

- యాదాద్రి భువనగిరి జిల్లాలో క్షేత్ర సహాయకుల చేతివాటం..?
- నియమ నిబంధనలు కాగితాల కే పరిమితం..నిధుల దోపిడీ యే లక్ష్యం..?
- డిజిటల్ అటెండెన్స్ ఉన్నా తప్పని ఫోటోల మాయాజాలం..?
- జెసిబిలతో పనులు.. కూలీల పొట్టగొడుతున్న 'రాజకీయ' దందా..?
- 125 రోజులకు పని దినాల పెంపు.. కేంద్రం కీలక నిర్ణయం..





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 12**గ్రామీణ ప్రాంత పేద ప్రజల వలసలను నివారించి, వారికి స్థానికంగానే ఉపాధి కల్పించాలనే సత్సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' యాదాద్రి భువనగిరి జిల్లాలో అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తోంది. అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు ఎన్ని చట్టాలు తెచ్చినా, ఎలాంటి సాంకేతిక సంస్కరణలు ప్రవేశపెట్టినా..క్షేత్ర సహాయకుల (ఫీల్డ్ అసిస్టెంట్లు) 'చేతివాటం' ముందు అవి నిలవలేకపోతున్నాయి..? "చట్టాలు మీవి.. జేబులు నింపుకోవడం మాది" అన్న చందంగా జిల్లా వ్యాప్తంగా ఉపాధి నిధులు యథేచ్ఛగా పక్కదారి పడుతున్నాయి. పలు మండలాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు తమ బంధు గణానికి , అనుచరులకు "నీకు సగం..నాకు సగం" అంటూ ప్రభుత్వ సొమ్మును ప్యాకేజీల రూపంలో పంచు తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామీణ ప్రజల ఆర్థిక భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద గతంలో ఉన్న వందరోజుల పని దినాలను నేడు 125 రోజులకు పెంచుతూ 'వీబీజీ రామ్' పథకాన్ని ప్రవేశపెట్టింది ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ కొత్త పథకం 2026 జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తుందని ఇది గ్రామీణ ఉపాధి కల్పనలో కీలక మలుపు అని ఆయన పేర్కొన్నారు.

**డిజిటల్ హాజరు..అంతా అభాసు...?**

కూలీల హాజరులో పార దర్శకత కోసం ప్రభుత్వం 'టూ-టైమ్స్' డిజిటల్ ఫొటో అటెండెన్స్ విధానాన్ని తీసుకొచ్చింది. కానీ ఇక్కడే క్షేత్ర సహాయకులు తమ అసలు 'మాయాజాలం' ప్రదర్శిస్తున్నారు..? ఉదయాన్నే కూలీలను క్షేత్ర స్థాయికి పిలిపించి , మొబైల్ యాప్‌లో ఫోటోలు దింపి , కాసేపటికే వారిని ఇళ్లకు సాగనంపుతున్నారు..? మరి కొన్ని గ్రామాల్లో అసలు పని స్థలానికే రాని స్నేహితులు , బంధువుల పేర్లను మాస్టర్ రోల్స్‌లో నమోదు చేసి నిధులు డ్రా చేస్తున్నారు..? గ్రామాల్లో ఈ దారుణాల పై ప్రజలు గళమెత్తుతున్నా , క్షేత్రస్థాయి పరిశీలనకు రావాల్సిన ఉన్నతా ధికారులు మాత్రం 'కంటితుడుపు' చర్యలతో సరిపెడుతున్నారు..?

**యంత్రాల జోరు..కూలీల కడుపుకోత...?**

నిబంధనల ప్రకారం ఉపాధి హామీ పనులలో యంత్రాల వాడకం పూర్తిగా నిషిద్ధం. కేవలం మానవ శ్రమ ద్వారానే పనులు జరగాలి. కానీ జిల్లాలోని పలు మండలాల్లో రాత్రికి రాత్రే ప్రోక్లైన్లు , జెసిబిలు రంగం లోకి దిగుతున్నాయి..? యంత్రాలతో పనులు కానిచ్చేసి..? , ఆ పనులన్నింటినీ కూలీలే చేసినట్లు రికార్డులు సృష్టిస్తున్నారు..? దీనిపై ఆధారాలతో సహా పత్రికల్లో కథనాలు వచ్చినా ఉన్నతాధికారుల్లో చలనం లేకపోవడం గమనార్హం.

**నిమ్మకు నీరెత్తిన పర్యవేక్షణ సిబ్బంది లోపం...?**

జిల్లాలో ఇంత బహి రంగంగా ఉపాధి దోపిడీ జరుగుతున్నా పర్య వేక్షించాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది.. క్షేత్ర స్థాయిలో పనులను నిరంతరం తనిఖీ చేయాల్సిన బీఎఫ్‌టీలు , టెక్నికల్ అసిస్టెంట్లు కేవలం కార్యాలయాల కే పరిమితమవుతున్నారు.

మండల స్థాయి ఉన్నతా ధికారులైన 'ఏపీఓ' లు "కళ్లుండీ చూడలేని కబోదుల్లా" మౌనం వహించడం వెనుక ఉన్న 'అంతరార్థం' ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు..?

గతంలో అవినీతి నిరోధానికి "ప్రత్యేక స్క్వాడ్" లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు భారీగా ప్రచారం చేశారు. ఉదయాన్నే స్క్వాడ్లు తనిఖీలకు వస్తాయని ఊదరగొట్టారు. కానీ , ఆ స్క్వాడ్ల తనిఖీలు కేవలం కాగితాల కే పరిమిత మయ్యాయి..తప్ప క్షేత్ర స్థాయిలో ఏనాడూ కనిపించలేదు..?

**సామాజిక తనిఖీ..అంతా ఒక ప్రహసనం...?**

ఉపాధి హామీలో అక్ర మాలను వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'సోషల్ ఆడిట్' (సామాజిక తనిఖీ) ఒక నిరంతర ప్రహసనంగా మారింది. తనిఖీల్లో లక్ష లాది రూపాయల రికవరీలు చేయడం జరుగుతుంది. కానీ , అట్టి రీకవీలను ప్రభుత్వ అధికారుల కళ్ళు కప్పుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు , అధికార పార్టీ అండదండలతో నిధులను మాయం చేస్తూ ఉపాధి కూలీల పొట్ట కొడు తున్నారు. ఆ తర్వాత ఆ నివేదికలను పూర్తిగా అటకెక్కించడం అధికారులకు పరిపాటిగా మారింది.? ?రాజకీయ సమీకరణాలు మారి నప్పుడల్లా క్షేత్ర సహాయకులు , 'వెలుగు' కార్యాలయాల్లోని యానిమేటర్లు మారి పోతున్నారు. పాత ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతిని అడిగే నాథుడే కరువవుతున్నాడు. కొత్తవారు రావడం , మళ్లీ పాత దందానే కొత్త సీసాలో వడ్డించడం ఇక్కడ నిత్యకృత్యమైంది.?

**ఐదేళ్ల కాలపరిమితి పై చట్టం రావాలి..ప్రజల డిమాండ్...?**

క్షేత్ర సహాయకులు , యానిమేటర్లను కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఐదేళ్లకు ఒకసారి మార్చే విధానానికి స్వస్తి పలకాలి. దీనివల్ల బాధ్యతా రాహిత్యం పెరిగిపోతోంది. ఒకరు చేసిన అవినీతిని మరొకరి పైకి నెట్టేసే వీలు లేకుండా , వీరి నియామ కాలు , తొలగింపుల పై పటిష్టమైన చట్టపరమైన నిబంధనలు తీసుకు రావాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఐదేళ్లకు ఓసారి క్షేత్ర సహాయకులను మారుస్తున్నప్పుడు అవినీతి కూడా అంతే పెద్ద మొత్తంలో జరుగు తుందంటూ జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. ?రాజకీయ నాయకులు , విశ్లేషకులు కేవలం ఓట్ల రాజకీయం పైనే కాకుండా , పేదల కడుపు కొడుతున్న ఈ ఉపాధి హామీ అవినీతిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటి కైనా స్పందించి యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించక పోతే వీబీజీ రామ్ పథకం కాస్త (ఉపాధి పథకం) కాస్తా 'ఉపాధి దొంగల' పథకంగా మారే ప్రమాదం ఉందని మేధావులు , ప్రతిపక్ష విశ్లేషకులు పలు ప్రజా సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని హెచ్చరిస్తున్నారు.

# రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్లు

**● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.శుక్రవారం తిరుమలాయపాలెం మండల ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో కల్యాణలక్ష్మి, సి.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాలుగా పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, కొత్త తెల్ల రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, డైట్ ఛార్జీలను 40 శాతం పెంపు, గురుకులాల్లో కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంపు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం పేదల గృహ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందన్నారు. రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మరో 2 వేల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని స్పష్టం చేశారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పేర్కొన్నారు. 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. రైతు భరోసా సాయాన్ని ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామని చెప్పారు.గత ప్రభుత్వం వరి కొనుగోళ్లను నిర్లక్ష్యం చేసిందని పేర్కొన్న మంత్రి, ప్రస్తుత ప్రభుత్వం కనీస మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ అందిస్తోందన్నారు. దేశంలోనే రికార్డు స్థాయిలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేశామని తెలిపారు. అదేవిధంగా మొక్కజొన్నను కూడా కొనుగోలు చేసినట్లు చెప్పారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఆశించిన స్థాయిలో లేకపోయినా ప్రజలకు మేలు చేసే ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. నిరుద్యోగ యువతకు సుమారు 72 వేల ఉద్యోగాలను కల్పించినట్లు వెల్లడించారు.కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీని క్రమం తప్పకుండా కొనసాగిస్తున్నామని మంత్రి తెలిపారు. గత ఏడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదల వైద్య చికిత్సల కోసం రూ.1,034 కోట్ల సహాయాన్ని అందించామని పేర్కొన్నారు.రాబోయే రెండున్నర సంవత్సరాల్లో కూడా మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని మంత్రి తెలిపారు.ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు స్థానిక వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు తీసుకుని అనుకూలమైన పంటలను సాగు చేయాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శ్రీనివాసచారీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో మారినా... బోర్డుపై పేరు మాత్రం పాతదే!అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు




**మన సమగ్ర ప్రజావాణి జూన్ 12సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్-జోగిపేట్ ఆర్డిఓ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం మరోసారి వెలుగు లోకి వచ్చింది. కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార సూచిక బోర్డుపై ఇప్పటికీ మాజీ రెవెన్యూ డివిజనల్ అధికారి ( ఆర్డీవో ) పేరు కొనసాగుతుండటం సందర్శకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.ప్రభుత్వ బదిలీలు, పదోన్నతుల నేపథ్యంలో ఆర్డీవో మారినప్పటికీ, కార్యాలయం లోని సూచిక బోర్డును నవీకరించడంలో అధికారులు విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజలకు సరైన సమాచారం అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయంలోనే పాత వివరాలు ప్రదర్శించబడటం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.రోజూ వందలాది మంది ప్రజలు కార్యాలయానికి వచ్చే పరిస్థితిలో, ప్రస్తుతం విధుల్లో ఉన్న అధికారుల పేర్లు, సంప్రదింపు వివరాలు స్పష్టంగా ఉండాల్సిన అవసరం ఉంది. అయితే పాత ఆర్డీవో పేరు అలాగే ఉండటంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. అలాగే ఆఫీస్ వాట్సాప్ మొబైల్ లో కూడా మారని ఫోటో ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, సూచిక బోర్డులో తాజా వివరాలను నమోదు చేసి ప్రజలకు సరైన సమాచారం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

# గుమ్మడిదలలోని మైత్రి డ్రగ్స్ పరిశ్రమలో విషాదం

- విధి నిర్వహణలో ప్రమాదానికి గురై జూనియర్ ఎగ్జిక్యూటివ్ మృతి
- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కార్మిక సంఘాల డిమాండ్



**గుమ్మడిదల, జూన్ 12 (ప్రజావాణి):**సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని మైత్రి డ్రగ్స్ టెక్నాలజీ సెంటర్ పరిశ్రమలో విషాద ఘటన చోటుచేసుకుంది. పరిశ్రమలో జూనియర్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ (25) విధులు నిర్వహిస్తుండగా ప్రమాదానికి గురై, చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుడు మెదక్ జిల్లా హత్నూర మండలం కసల గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు. మూడు రోజుల క్రితం పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రవీణ్ కుమార్‌ను తొలుత సమీపంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ప్రమాద ఘటనకు సంబంధించిన విషయం బయటకు రాకుండా పరిశ్రమ యాజమాన్యం వ్యవహరించిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ ఘటనతో పరిశ్రమల్లో అమల వుతున్న భద్రతా ప్రమాణాలపై స్థానికులు, కార్మికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.మృతుడి కుటుంబసభ్యులను సీపీఎం కార్మిక నాయకులు పరామర్శించి, అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే కార్మిక సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానికులు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అధికారుల విచారణ అనంతరం ప్రమాదానికి గల కారణాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# గ్రోమోర్ పై రైతుల కన్నెర్ర








**బీర్కూర్ :**బీర్కూర్ మండల కేంద్రంలో గల గ్రోమోర్ ఎరువుల దుకాణం పై శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల రైతులు కన్నెర్రజేశారు. ఈ సందర్భంగా ఇప్పటికే ప్రభుత్వం రైతులకు యూరియా అందించడంలో రకరకాల ఇబ్బందులు పెడతా ఉంటే బీర్కూర్ లో గల గ్రోమోర్ సిబ్బంది మరింతగా రైతులను సతాయిస్తున్నారని ఆరోపిస్తూ బీర్కూర్ మండల కేంద్రంలోని మల్లాపూర్ చౌరస్తాలో గల రోడ్డుపై భైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న బీర్కూర్ సర్పంచ్ అరిగే ధర్మతేజ రైతులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎరువులు అందించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులకు ఎరువుల విషయంలో నిర్లక్ష్యం వహించిన గ్రోమోర్ సిబ్బందిపై వెంటనే వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# కచ్చ కాల్వ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపీ,ప్రభుత్వ విప్...

- చామల కిరణ్ కుమార్ రెడ్డి..విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 12:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని కచ్చ కాల్వ నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం జరిగింది. ఆలేరు పట్టణ ప్రజలు ఎన్నో సంవత్సరాలు గా ఎదురుచూస్తున్న కచ్చ కాల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. ఆలేరు పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న కచ్చ కాల్వను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి , భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత నిర్మాణంగా తీర్చి దిద్దేందుకు రూ. 2 కోట్ల 60 లక్షల వ్యయంతో చేపట్ట నున్న నిర్మాణ పనులను ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి లతో కలిసి శుక్రవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని , ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించ డమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగు తున్నాయని తెలిపారు. కచ్చ కాల్వ అసంపూర్తిగా ఉండటం తో వర్షాకాలంలో నీటి నిల్వలు , మురుగు పారుదల సమస్యలు ఏర్పడుతున్నాయని , ఈ నిర్మాణం పూర్తయిన తర్వాత ఆ సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.నాణ్యతా ప్రమాణాలతో పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కచ్చ కాల్వ నిర్మాణం పూర్తయితే ఆలేరు పట్టణంలో మౌలిక సదు పాయాలు మరింత మెరుగు పడి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకురానుంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , అధికారులు , పార్టీ నాయకులు , కార్యకర్తలు , పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

శనివారం ,
జూన్ 13, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# యాదగిరిగుట్టలో ఎస్.పి.ఎఫ్ సిబ్బంది పర్యావరణ స్ఫూర్తి...

● పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 12**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' లో భాగంగా, శుక్రవారం రోజు తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్.పి.ఎఫ్) డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా ఆదేశాల మేరకు యాదగిరి గుట్ట గోశాల ఆవరణలో ఎస్ పి ఎఫ్ సిబ్బంది హరిత హారం కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్ పి ఎఫ్ విభాగం ఇప్పటికే అక్కడ సంరక్షిస్తున్న గార్డెన్‌లో అధికారులు , సిబ్బంది కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎస్ పి ఎఫ్ విభాగం మొక్కల పెంప కానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. రాబోయే వర్ష కాలంలో గోశాల ఆవరణలో మరిన్ని మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఎఫ్ అధికారులు , సిబ్బంది తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వ వ్యవస్థ పై ప్రభావం

● జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత. ● దార మధు.



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంథని లో ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పార్టైం ఉద్యోగుల సేవలపైనే అనేక ప్రభుత్వం కార్యక్రమాలు కార్యాలయాల నిర్వహణ ఆధారపడి ఉందని జాతీయ మానవతా వెలుగు అవార్డు గ్రహీత ధార మధు అన్నారు ప్రజలకు సేవలు అందించడంలో వీరి పాత్ర కీలకమైనప్పటికీ వారి సమస్యల పట్ల తగిన స్థాయిలో స్పందన కనిపించడం లేదని అన్నారు అనేక శాఖలో శాశ్వత ఉద్యోగులతో సమానంగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు ఆలస్యమైన విధులను నిబద్ధతతో కొనసాగి స్తున్నారు సమయానికి వేతనాలు అందగా అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజాసేవకు ప్రాధాన్యత ఇస్తూ తమ పనులను చేసుకుంటున్నారు ప్రభుత్వ యంత్రాంగం సజావు గా నడపడం లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సేవలు ఎంతో ముఖ్యమైనవి కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని అన్నారు ఉద్యోగుల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు

# నూతన ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన పత్రికా విలేకరులు



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 12 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**అందోల్-జోగిపేట్ నూతన రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు(ఆర్డీవో)గా బాధ్యతలు స్వీకరించిన అధికారిని స్థానిక పత్రికా విలేకరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఆర్డీవోకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన సమగ్ర ప్రజావాణి రిపోర్టర్ రాజు, రిపబ్లిక్ రిపోర్టర్ బుచ్చయ్య, సాక్షి డిజిటల్ రిపోర్టర్ భాగయ్య పాల్గొన్నారు. ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ఆర్డీవోతో వారు చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని, రెవెన్యూ సంబంధిత సమస్యలను పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి ఉంచుతానని తెలిపారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అభినందించారు. పత్రికా విలేకరులు నూతన ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో పరిపాలనకు తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

# కార్మిక శాఖ చెల్లింపుల్లో జాప్యం - లబ్ధిదారుల ఆవేదన

● మ్యారేజ్, మెటర్నిటీ గిఫ్ట్ 30 వేల కోసం నిరీక్షణ

**రాయికల్, జూన్ 12 (ప్రజావాణి):**
కార్మిక శాఖలో వివిధ కేటగిరీల గుర్తింపు కార్డులు కలిగిన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మ్యారేజ్ గిఫ్ట్, మెటర్నిటీ గిఫ్ట్ కింద రూ. 30,000 ఆర్థిక సహాయం కోసం సుమారు 8 నెలల క్రితమే దరఖాస్తు చేసుకున్నా, నేటికీ చెల్లింపులు జరగలేదు. దీంతో లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సహాయ కార్మిక శాఖ అధికారులను కలిసి వివరాలు అడిగితే "ఎప్పుడు వస్తుందో తెలియదు" అని సమాధానం ఇస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. వివాహాలు, వైద్య ఖర్చుల కోసం ఎదురుచూస్తున్న వారికి ఈ జాప్యం కష్టంగా మారిందని అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను వెంటనే విడుదల చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# గుంతల రోడ్లతో ప్రజలకు నానా ఇబ్బందులు.





**మన ప్రజావాణి. మంతని ప్రతినిధి.** మంథని మండలం లోని సూరయ్య పల్లి దాటిన తర్వాత ఓదా ల గోపాల్పూర్ ప్రధాన రోడ్లు గుంతల మాయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు భారీ వాహనాలు వెళ్లడం కారణంగా రోడ్లపై పెద్ద ఎత్తున గుంతలుగా ఏర్పడి వాహనదారులకు ప్రయాణం ప్రమాదకరంగా మారింది ప్రతిరోజు ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు విద్యార్థులు ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు గుంతలను తప్పించే ప్రయత్నంలో చిన్నపాటి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి రాత్రి వేళల్లో గుంతలు స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతుందని ప్రజలు అంటున్నారు అనేకసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు అంటున్నారు వెంటనే గుంతలను గూర్చి రహదారులను మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేస్తున్నారు

# ప్లాస్టిక్ వద్దు-- పర్యావరణం ముద్దు

● 15 రోజుల గడువు, ఆ తర్వాత రూ.5వేలు జరిమానా






**రాయికల్; జూన్ 12(ప్రజావాణి)** గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ప్లాస్టిక్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ శుక్రవారం ప్రకటించారు. గ్రామంలోని కిరాణం, చికెన్ షాపులతో పాటు అన్ని వ్యాపార సంస్థల్లో ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని ఆదేశించారు. ఈ మేరకు వ్యాపారులకు 15 రోజుల గడువు విధించారు. గడువులోగా ప్రత్యామ్నాయ కవర్లు వాడకానికి మారాలని సూచించారు. 15 రోజుల గడువు తర్వాత ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు అమ్మినా, వినియోగించినా రూ. 5వేల జరిమానా విధించబడుతుందని ఆయన హెచ్చరించారు. పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, గ్రామసేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్, కారోబార్ కిషోర్ పాల్గొని వ్యాపారులకు అవగాహన కల్పించారు.

# మంథనిలో హద్దులు దాటుతున్న రాజకీయ నాయకుల మాటల యుద్ధం

● మంథనిలో రాజకీయాల దిగజారుడు ధోరణి..
● ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వ్యక్తం అవుతున్న ఆందోళన

**మంథని నియోజకవర్గం, జూన్ 13, ప్రజావాణి:** మంథని నియోజక వర్గం లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకుల మధ్య జరుగుతున్న మాటల యుద్ధం రాజకీయ మర్యాదల హద్దులు దాటుతున్నదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూ వ్యక్తిగత విమర్శలు, అభ్యంతరకర పదజాలంతో ప్రజల ముందుకు రావడం పట్ల పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ప్రత్యేకించి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. పోలీసు వ్యవస్థపై ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా చట్టాన్ని, వ్యవస్థలను అగౌరవపరిచేలా ఉన్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో మంత్రి అనుచరులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు చేసిన ప్రతిస్పందనలు కూడా మర్యాదపూర్వక రాజకీయాలకు దూరంగా ఉన్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు "అరేయ్, ఒరేయ్, వాడు, వీడు" వంటి వీధి భాషను ప్రయోగించడం, భావోద్వేగాలకు లోనై పరస్పరం వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజల్లో అసహనానికి దారితీస్తున్నది. రాజకీయ విభేదాలు సహజమే అయినప్పటికీ, అవి వ్యక్తిగత స్థాయికి చేరి సమాజంలో ఉద్రిక్తతలను పెంచేలా ఉండకూడదని పలువురు అభిప్రాయపడుతున్నారు. మూడుసార్లు మంత్రి శ్రీధర్ బాబు చేతిలో ఎన్నికల్లో ఓటమి చవిచూసిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అసహనంతో మాట్లాడుతున్నారనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అయితే అధికార పార్టీ నాయకులు కూడా సంయమనం పాటించి రాజకీయ విమర్శలను అంశాలకే పరిమితం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమైనవే అయినప్పటికీ, అవి హుందాతనం, పరస్పర గౌరవం, రాజకీయ సంస్కృతిని కాపాడే విధంగా ఉండాల్సిన అవసరం ఉందని మేధావులు, పౌరసంఘాలు సూచిస్తున్నాయి. వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం ప్రజల్లో రాజకీయాలపై విరక్తి కలిగించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, మంథని రాజకీయాల్లో మర్యాదపూర్వక సంభాషణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు.

మంథనిలో రాజకీయ భాషా సంస్కృతి ఎటు?

మంథని నియోజకవర్గ రాజకీయాల్లో ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడం కొత్త విషయం కాకపోయినా, వాటి స్థాయి రోజు రోజుకూ దిగజారుతుండటం పౌర సమాజాన్ని కలవరపెడుతోంది. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన నాయకులు వ్యక్తిగత విమర్శలు, అభ్యంతరకర వ్యాఖ్యలతో రాజకీయ వేదికలను వేడెక్కించడం విమర్శలకు తావిస్తోంది. ఇటీవల తెలంగాణ ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును లక్ష్యంగా చేసుకుని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. మంత్రి పట్ల ఉపయోగించిన భాష, పోలీసు వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లోనే కాకుండా సాధారణ ప్రజల్లోనూ చర్చనీయాంశంగా మారాయి. ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమైనప్పటికీ, అవి మర్యాదా పరిమితులు దాటకూడదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు, ఈ వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు చేసిన వ్యాఖ్యలు కూడా అదే స్థాయిలో ఉండటం విమర్శలకు దారితీసింది. రాజకీయ ప్రత్యర్థులపై "అరేయ్", "ఒరేయ్", "వాడు", "వీడు" వంటి గల్లీ భాషను ఉపయోగించడం ప్రజాప్రతినిధుల స్థాయికి తగదని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాజకీయ నాయకులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన సమయంలో పరస్పర దూషణలు, వ్యక్తిగత విమర్శలు చేయడం యువతకు తప్పు సంకేతాలు పంపుతున్నాయని సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి. అభివృద్ధి, సంక్షేమం, స్థానిక సమస్యల పరిష్కారంపై చర్చించాల్సిన రాజకీయ వేదికలు వ్యక్తిగత వైరం, మాటల యుద్ధాలకు కేంద్రంగా మారడం ప్రజాస్వామ్య విలువలకు మేలు చేయదని విశ్లేషకులు అంటున్నారు. మంథని రాజకీయాల్లో పెరుగుతున్న ఈ మాటల దాడులు తాత్కాలిక రాజకీయ లాభాలు ఇవ్వవచ్చేమో గానీ, ప్రజల్లో నాయకుల పట్ల గౌరవాన్ని తగ్గించే ప్రమాదం ఉందని రాజకీయ పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు కూడా నాయకుల నుంచి సంయమనం, హుందాతనం, సమస్యలపై సార్థకమైన చర్చలను ఆశిస్తున్నారని స్పష్టం చేస్తున్నారు. రాజకీయ విభేదాలు సహజమే అయినప్పటికీ, అవి మర్యాదా హద్దులు దాటకుండా ప్రజాస్వామ్య సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అన్ని పార్టీల నాయకులపై ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పత్తి సాగులో అధిక సాంద్రత.. రైతులకు సిరుల పంట!

● శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య వ్యవసాయ అధికారి ఏవో గోపాల్ రెడ్డి









**చెన్నారావుపేట జూన్ 12 ప్రజావాణి** సాంప్రదాయ పద్ధతులకు స్వస్తి పలికి ఆధునిక అధిక సాంద్రత విధానంలో పత్తి సాగు చేస్తే తక్కువ ఖర్చుతోనే ఎక్కువ లాభాలు గడించవచ్చని కేవీకే మమునూరు సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్. సౌమ్య రైతులకు పిలుపునిచ్చారు. జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా కోనాపురం గ్రామంలో పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయ కేవీకే, కేంద్రీయ పత్తి పరిశోధనా స్థానం సంయుక్త ఆధ్వర్యంలో పత్తి సాగుపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ సరికొత్త పద్ధతి వల్ల ఎకరానికి మొక్కల సంఖ్య పెరగడమే కాకుండా, యాంత్రీకరణ సులువై కూలీల ఖర్చు భారీగా తగ్గుతుందన్నారు. పంట కాలం తక్కువ కావడంతో, పత్తి తీసిన వెంటనే రైతులు మరో పంట మార్పిడి చేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అధిక సాంద్రత సాగు విధానం ద్వారా పత్తిని ఆశించే గులాబీ రంగు పురుగు ఉధృతిని సమర్థవంతంగా అరికట్టవచ్చని సూచించారు. ఇందుకోసం పొలాల్లో లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. శాస్త్రవేత్తల బృందం రైతులకు ఎదురవుతున్న పలు సందేహాలకు శాస్త్రీయ సమాధానాలు ఇచ్చి, తగిన సలహాలు అందించారు. ఈ సరికొత్త సాగు విధానం ద్వారా తాము అధిక దిగుబడులు సాధిస్తున్నామని స్థానిక రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాకేష్, ఉపసర్పంచ్ నరసింహులు, ఏఈఓ శశికుమార్, కేవీకే ప్రతినిధులు హర్షరెడ్డి, సాయిచంద్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు రెండు రోజుల విజ్ఞాన యాత్ర

● ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ తోటల సందర్శనకు రైతుల బృందం



**సంగారెడ్డి,మన సమగ్ర ప్రజావాణి ప్రతినిధి జూన్ 12:**రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన పెంపొందించి, శాస్త్రీయ సాగు పద్ధతులను ప్రోత్సహించేందుకు జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతుల కు రెండు రోజుల ఆయిల్ పామ్ విజ్ఞాన యాత్రను గురువారం అడిషనల్ కలెక్టర్ సంగీత జెండా ఊపి ప్రారంభించారు. జాతీయ ఆయిల్ పామ్ మిషన్ (NMEO-OP) కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ విజ్ఞాన యాత్రకు సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి గల 22 మంది రైతులను ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలోని ఆయిల్ పామ్ తోటల సందర్శనకు గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ సహకారంతో తీసుకెళ్లినట్లు జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వర తెలిపారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ సంగీత రైతుల బృందం విజ్ఞాన యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయక పంట అని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ముందుకు రావాలని సూచించారు. రెండు రోజులపాటు కొనసాగే ఈ విజ్ఞాన యాత్రలో రైతులు ఆయిల్ పామ్ తోటలను ప్రత్యక్షంగా సందర్శించి సాగు విధానాలు, నాణ్యమైన మొక్కల పెంపకం, తోటల నిర్వహణ, ఎరువుల యాజమాన్యం, నీటి వినియోగ పద్ధతులు, పంట దిగుబడులు, కోత అనంతర నిర్వహణ, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన పొందనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులతో ముఖాముఖి సమావేశమై వారు అనుసరిస్తున్న సాగు పద్ధతులు, పంట ద్వారా పొందుతున్న ఆదాయం, ఎదుర్కొన్న సవాళ్లు మరియు వాటి పరిష్కార మార్గాలపై ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ విజ్ఞాన యాత్ర ద్వారా రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై మరింత అవగాహన పెరిగి, శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టేందుకు ప్రోత్సాహం లభిస్తుందని జిల్లా ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారులు, గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# చదువు 'కొనే' బడులతో జాగ్రత్త...?

- పాఠశాల ఎంపికలో తల్లి దండ్రులు అప్రమత్తంగా ఉండాలి.
- పుట్టగొడుగుల్లా పాఠశాలలు... పిల్లల భవిష్యత్తుతో చెలగాటం..?




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 12** మీ పిల్లల భవిష్యత్తుకు మా పాఠశాలే భరోసా , "అత్యాధునిక విద్యా విధానాలు" , "అంతర్జాతీయ ప్రమాణాలు " అంటూ ఆకర్షణీయ ప్రకటనలతో విద్యా సంస్థలు తల్లిదండ్రులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే ఈ ప్రచారాల వెనుక వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయన్నది పరిశీలించ కుండా అడ్మిషన్లు చేయించడం పిల్లల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే అవకాశ ముంది. విద్య వ్యాపారంగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పాఠశాల ఎంపికలో తల్లి దండ్రులు మరింత అప్రమత్తంగా వ్యవ హరించాల్సిన అవసరం ఏర్పడింది. గుర్తింపు లేని బడుల పై నిఘా అవసరం ప్రభుత్వ అనుమతులు , గుర్తింపు లేకుండానే కొన్ని విద్యాసంస్థలు కార్య కలాపాలు నిర్వ హిస్తున్నాయనే ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. ఆకర్షణీయమైన భవనాలు , రంగురంగుల ప్రకటనలు , తక్కువ ఫీజుల పేరుతో విద్యార్థులను చేర్చు కుంటున్న ఇటువంటి విద్య సంస్థల వల్ల విద్యార్థుల విద్యాభవిష్యత్తు ప్రశ్నార్థ కంగా మారే ప్రమాదం ఉంది. పాఠశాలకు గుర్తింపు ఉందా..?ఏ బోర్డు పరిధిలో పనిచేస్తోంది..? సంబంధిత అధికారుల అనుమతులు పొందిందా..? వంటి అంశాలను తల్లి దండ్రులు తప్పనిసరిగా ధ్రువీ కరించాలి. మౌలిక వసతులే విద్యా ప్రమాణాలకు అద్దం నాణ్యమైన విద్యకు మౌలిక వసతులు అత్యంత కీలకం. పరిశుభ్రమైన తరగతి గదులు , సురక్షితమైన భవనం , స్వచ్ఛమైన తాగు నీరు , బాలబాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు ఆట స్థలం,గ్రంథాలయం , ప్రయోగశాలలు వంటి సదు పాయాలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరం. అయితే కొన్ని పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కూడా లేకుండానే విద్యాబోధన కొనసాగుతున్నట్లు తల్లి దండ్రులు , విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకే గదిలో పలువురు విద్యార్థులు... ఒకే గురువు తో బహుళ తరగతులు..కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఒకే తరగతి గదిలో రెండు లేదా మూడు తరగతుల విద్యార్థులను కూర్చోబెట్టి ఒకే ఉపాధ్యాయుడి తో బోధన సాగిస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. విద్యార్థుల సంఖ్యకు తగినంత మంది ఉపాధ్యాయులు లేక పోవడం వల్ల బోధన నాణ్యత దెబ్బ తింటోంది. ఫలితంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యం తగ్గి పోవడంతో పాటు విద్యాపై ఆసక్తి కూడా ప్రభావిత మవుతోంది. అర్హతలేని ఉపాధ్యాయులతో విద్యా బోధన..? కొన్ని గుర్తింపు లేని విద్యాసంస్థల్లో తక్కువ వేతనాలతో అర్హతలు లేని వ్యక్తులను ఉపాధ్యాయులుగా నియ మిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. పదో తరగతి , ఇంటర్మీడియట్ మాత్రమే చదివిన వారితో బోధన నిర్వహిస్తున్నారనే ఆరోపణలు విద్యారంగంలో ఆందోళన కలిగిస్తున్నాయి. పిల్లల మానసిక వికాసం , బోధనా పద్ధతులు , తరగతి నిర్వహణపై అవగాహన లేని వ్యక్తులు నాణ్యమైన విద్యను అందించగలరా అన్న ప్రశ్నలు తలెత్తు తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బీఈడ్ , డీఈడ్ వంటి అర్హతలు కలిగి , తగిన శిక్షణ పొందిన ఉపాధ్యాయుల చేతనే విద్యా బోధన జరగాలి. విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించి , వారిలో సృజ నాత్మకతను పెంపొందించే నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయు లే విద్యా వ్యవస్థకు వెన్నెముక అని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

ప్రచార ఆర్భాటం కాదు..విద్యా నాణ్యతే ముఖ్యం...

నేటి పోటీ ప్రపంచంలో పిల్లలకు ఉత్తమ విద్య అందించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను కొందరు వ్యాపార అవకాశంగా మార్చుకుంటున్నారు. ప్రకటనలు , భారీ భవనాలు , ఆంగ్ల పదజాలం చూసి మోసపోకుండా విద్యా ప్రమాణాలు , బోధనా నాణ్యత , విద్యార్థుల ఫలితాలు , ఉపాధ్యాయుల అర్హతలు , మౌలిక వసతులను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి.

తల్లిదండ్రులు తప్పనిసరిగా పరిశీలించాల్సిన అంశాలు

1:- పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు ఉందో..లేదో ధ్రువీకరించాలి.

2:- ఉపాధ్యాయుల విద్యార్హతలు , అను భవాన్ని తెలుసుకోవాలి.

3:- తరగతి గదులు , తాగు నీరు , మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులను పరిశీలించాలి.

4:- గ్రంథాలయం , ప్రయోగ శాల , ఆట స్థలం వంటి సదుపాయాలు ఉన్నాయో చూడాలి.

5:- ఒకే ఉపాధ్యాయుడు బహుళ తరగతులకు బోధిస్తున్న పరిస్థితులు ఉన్నాయా గమనించాలి.

6:- ప్రచారాలకు కాకుండా విద్యా ప్రమాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే..పాఠశాల ఎంపిక అనేది కేవలం అడ్మిషన్ ప్రక్రియ కాదు... అది పిల్లల జీవితాన్ని తీర్చిదిద్దే కీలక నిర్ణయం. చిన్న నిర్లక్ష్యం వారి భవిష్యత్తు పై దీర్ఘకాల ప్రభావం చూపే ప్రమాదం ఉంది. అందుకే ప్రతి తల్లి దండ్రి ఆలోచించి , పరిశీలించి , సరైన పాఠశాలను ఎంపిక చేయాలి. ఎందుకంటే నేడు వేసే బలమైన విద్యా పునాదు లే రేపటి ఉజ్వల భవిష్యత్తుకు ఆధారం.

# మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి: హెచ్ఎం కృష్ణమూర్తి





**చెన్నారావుపేట జూన్ 12 ప్రజావాణి** చెన్నారావుపేట మండలం పాపయ్యపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన సిబ్బందితో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ..విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వంటకు ఉపయోగించే కూరగాయలను ముందుగా ఉప్పునీటితో శుభ్రం చేయాలని సూచించారు. వడ్డించే సిబ్బంది తప్పనిసరిగా తలపై క్యాప్, అప్రాన్ ధరించి పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌరీలు, యాకయ్య, వెంకన్న, రవీందర్, సతీష్, మధుబాబు, సీఆర్పీ బాలు తదితరులు పాల్గొన్నారు.

## వంట గది శుభ్రంగా ఉంచాలి.. నాణ్యత పెరగాలి: విద్యార్థుల భోజనంపై ఎంఈఓ ప్రత్యేక నిఘా





**చెన్నారావుపేట జూన్ 12 ప్రజావాణి** పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం అత్యంత నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) మానుపాటి పాపమ్మ హెచ్చరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో కాంప్లెక్స్ పరిధిలోని హెచ్ఎంలు, భోజన సిబ్బందితో ఆమె అత్యవసర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. వంట పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, సిబ్బంది తప్పనిసరిగా తలపై అప్రాన్ ధరించాలని స్పష్టం చేశారు. కూరగాయలను ఉప్పునీటితో శుభ్రం చేసిన తర్వాతే వండాలని, విద్యార్థుల ఆరోగ్య విషయంలో రాజీ పడబోమని తెలిపారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పరమేశ్వర్, రామకృష్ణ, సుధాకర్ రెడ్డి,ఎంఆర్సీ సిబ్బంది అశోక్,స్వప్న, సీఆర్పీలు సంపత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్‌ను కలిసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

- మైనర్ బాలికపై దారుణానికి ఒడిగట్టిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం నగరంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన అమానుష, ఘోరమైన ఘటనను భారత రాష్ట్ర సమితి ఖమ్మం జిల్లా పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ విషయమై ఎమ్మెల్సీ బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాతా మధుసూదన్ నాయకత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం శుక్రవారం ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించింది.సభ్య సమాజాన్ని తీవ్రంగా కలచివేసిన ఈ ఘటనలో బాధిత బాలికకు తక్షణమే న్యాయం చేయాలని, నిందితుడిపై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ బృందం డిమాండ్ చేసింది..రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాల పట్ల ఈ సందర్భంగా వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.నిందితుడిపై పోక్సో చట్టంతో పాటు ఇతర సంబంధిత చట్టాల కింద అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని, బాధితురాలికి త్వరితగతిన న్యాయం జరిగేలా కేసును ఫాస్ట్-ట్రాక్ కోర్టు ద్వారా విచారించాలని, బాధిత బాలికకు ప్రభుత్వం తరపున అవసరమైన వైద్య, ఆర్థిక, మరియు కుటుంబంలో ఒకరికి ఉద్యోగ భద్రత తక్షణమే కల్పించాలని, భవిష్యత్తులో జిల్లాలో ఇలాంటి దారుణమైన ఘటనలు పునరావృతం కాకుండా మహిళలు, బాలికల రక్షణ కోసం గట్టి నిఘా, పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, హాస్టళ్లు, అపార్ట్‌మెంట్‌లు మరియు ఇతర ప్రాంతాలలో బాలికల మహిళల భద్రతకు సంబంధించి ప్రత్యేక నిఘా ఉంచాలని, పోక్సో చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, బాలల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు అమలు చేయాలని కోరారు.

నేరస్థులు ఏ స్థాయిలో ఉన్నా వదలకుండా, చట్ట ప్రకారం కఠినంగా శిక్షించడం ద్వారానే సమాజంలో నేరగాళ్లకు గట్టి హెచ్చరిక పంపినట్లవుతుందని బీఆర్ఎస్ బృందం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తో పాటు మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, వున్నం బ్రహ్మయ్య, భాషబోయిన వీరన్న, నాయకులు రెంటాల ఆనంద్, దర్గయ్య, బలుసు మురళీకృష్ణ, లింగనబోయిన సతీష్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ఎమ్మెల్యేను తెలంగాణ ఉద్యమ నాయకుడు బీరయ్య యాదవ్ సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు బిక్షపతిను ఆహ్వానించిన తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు







**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి ప్రతినిధిజూన్ 12 :** సంగారెడ్డి జిల్లా: తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TYJF) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ సంగారెడ్డి MLA చింతప్రభాకర్ తెలంగాణ ఉద్యమ నాయకుడు బీరయ్య యాదవ్ మరియు సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు బిక్షపతిను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ నెల 14వ తేదీ ఆదివారం తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం, మీడియా రంగ అభివృద్ధి, యువ జర్నలిస్టుల పాత్రపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ. జగత్ కృష్ణ. సంగారెడ్డి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ . అశోక. జిల్లా కార్యదర్శి.కామగల్ల నరేష్, విజయ్,అబూబాకర్ తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నిర్వహిస్తున్న ఈ ఆత్మీయ సమ్మేళనం జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం మరియు వృత్తి అభివృద్ధికి దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు

# ఓట్ల వేటలో 'కేంద్రం' దొంగదారి

- కాంగ్రెస్ బలంగా ఉన్న చోట ఓట్ల తొలగింపునకు కుట్ర
- పాలేరు 'బి.ఎల్.ఏ'ల శిక్షణ శిబిరంలో మంత్రి పొంగులేటి నిప్పులు



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రతిపక్ష పార్టీలను, ప్రతిపక్ష ప్రభుత్వాలను టార్గెట్ చేస్తూ ప్రజాస్వామ్య విరుద్ధమైన కుట్రలకు తెరలేపిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో అప్రజాస్వామిక పాలన సాగుతోందని మండిపడ్డారు. టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల (బి.ఎల్.ఏ) అవగాహన శిక్షణ శిబిరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట క్రాస్ రోడ్డులో గల పీవీఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి.. కేంద్ర ప్రభుత్వ వైఖరిని, బీజేపీ రాజకీయ వ్యూహాలను ఎండగడుతూ సుదీర్ఘంగా ప్రసంగించారు.

ఎస్ఐఆర్' ఒక పెద్ద భూతం.. దొంగదారి చర్య...!

కేంద్ర ప్రభుత్వం చట్టం రూపంలో తీసుకువచ్చిన 'ఎస్ఐఆర్' ఒక పెద్ద భూతం లాంటిదని, ఇది ముమ్మాటికీ దొంగదారి చర్యేనని మంత్రి విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే బలంగా ఉందో, ఎక్కడైతే మనకు ఓట్లు ఎక్కువగా ఉన్నాయో.. అక్కడ ఒక పద్ధతి ప్రకారం దాదాపు 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్ ఓట్లు'గా చిత్రీకరించి, వాటిని జాబితా నుంచి తొలగించేందుకు కేంద్రం పెద్ద కుట్ర చేస్తోంది. ఓటరు వయస్సులో స్వల్ప తేడాలున్నా, పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్స్ (రావుకు బదులు రెడ్డి, హుస్సేన్ బదులు శ్రీ అని పడటం) ఉన్నా.. వాటన్నింటినీ వంకగా చూపి ఓట్లను లేపేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే బీహార్, వెస్ట్ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో ఈ పద్ధతిని ప్రయోగించి సక్సెస్ అయ్యారు. అదే ఫార్ములాను ఇప్పుడు తెలంగాణలోనూ ప్రయోగించాలని చూస్తున్నారు. దీన్ని కాంగ్రెస్ సైనికులు గట్టిగా తిప్పికొట్టాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, పీసీసీ ప్రతినిధి సుధాకర్, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్, ఏదులాపురం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, 291 బూత్‌ల బి.ఎల్.ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తోపాజి ప్రమాణ స్వీకారం



**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి ప్రతినిధిజూన్ 12 :** ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సంగారెడ్డికి చెందిన తోపాజి అనంత కిషన్ హైదరాబాద్లోని చంపాపేటలో ఉన్న సామ సరస్వతి గార్డెన్ శనివారం ప్రమాణస్వీకారం నిర్వహించారు. మాజీ మంత్రి టీజీ వెంకటేష్ సమక్షంలో తోపాజి అనంత కిషన్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంత కిషన్ మాట్లాడుతూ.. తనకు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ అభినందనలు తెలిపారు

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజ్యాధికారమే లక్ష్యంగా 40 రోజుల గో టు విలేజ్ కార్యక్రమం



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 12** ఎస్సీ వర్గీకరణ ప్రదాత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు 40 రోజుల గోటు విలేజ్ కార్యక్రమం లో భాగంగా మండల సమావేశం గరిడేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షుడు కొత్తపల్లి రవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్, గరిడేపల్లి మండల ఇంచార్జ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా వారి పర్యవేక్షణలో సమావేశం నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత, వర్గీకరణ సాధించామని, సాధించిన వర్గీకరణ ఫలాలను ప్రతి ఒక్కరికి అందాలంటే చదువు చాలా ముఖ్యమైనదని కావున చదువు విషయంలో ఎవరు కూడా అశ్రద్ధ చేయకుండా ఎంఆర్పిఎస్, ఎంఎస్పి మరియు ఇతర అనుబంధ సంఘాలు ముఖ్యపాత్ర తీసుకుని చదువుని అశ్రద్ధ చేసే వారిని మరియు చదువు మధ్యలో ఆపేసిన వారిని ప్రోత్సహించి ప్రతి ఒక్కరు స్కూలుకు పోయే విధంగా మోటివేషన్ చేయాలి అని, జాతి ప్రజలు ఆర్థికంగా ఉద్యోగ పరంగా రాజకీయపరంగా అన్ని విధాలుగా ఎదగాలని,అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ కమిటీలు, దిమ్మెలు పూర్తి చేయాలని జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది పాల్గొన్నవారు కుర్రి వెంకన్న మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్, కడప వీరస్వామి మండల ప్రచార కార్యదర్శి, ఆలంపల్లి శేఖర్ మండల ప్రచార కార్యదర్శి, కొత్తపల్లి పవన్ MSF మండల ఉపాధ్యక్షులు, పిట్ట వెంకటేష్ గరిడేపల్లి గ్రామ అధ్యక్షులు, బచ్చలకూరి నాగార్జున,మాచర్ల కనకయ్య, పిట్ట రాజు,మచ్చ వేణు, మచ్చ ఆదాం, మచ్చ గౌతం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎంహెచ్ హాస్టళ్లను మంథని నుంచి తరలించవద్దు

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ డిమాండ్




**మంథని నియోజక వర్గం, జూన్ 12, ప్రజావాణి:** మంథని పట్టణంలో ఈరోజు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఎంహెచ్ (ఎస్ ఎం హెచ్) హాస్టళ్లను మంథని నుంచి తరలించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. హాస్టళ్ల తరలింపుతో పేద, గ్రామీణ విద్యార్థుల విద్యాభ్యాసంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని హాస్టళ్లను యథాతథంగా మంథనిలోనే కొనసాగించాలని, అవసరమైతే మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, విద్యార్థి నాయకులు పాల్గొని తమ మద్దతు ప్రకటించారు.

# వర్క్ ఫ్రమ్ హోమ్ మోసానికి బలై బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

- రూ.30 వేల ఆన్‌లైన్ మోసంతో మనస్తాపం..
- చికిత్స పొందుతూ యువకుడి మృతి



బెజ్జంకి, జూన్ 12(ప్రజావాణి) సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గూడెం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది.ఆన్‌లైన్‌లో "వర్క్ ఫ్రమ్ హోమ్" పేరుతో జరిగిన మోసానికి గురై ఓ యువకుడు మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, గూడెం గ్రామానికి చెందిన వాడనారి రోషన్ (19) బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. కొంతకాలంగా అతని మొబైల్ ఫోన్‌కు "వర్క్ ఫ్రమ్ హోమ్" ద్వారా ఇంటి నుంచే డబ్బులు సంపాదించవచ్చంటూ సందేశాలు రావడంతో వాటిని నమ్మి సుమారు రూ.30 వేల వరకు చెల్లించినట్లు తెలిసింది. అనంతరం తాను మోసపోయానని గ్రహించిన రోషన్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుడి తండ్రి వాడనారి వెంకట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.యువకుడి అకాల మృతితో గూడెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకోగా,కుటుంబ సభ్యుల రోదనలు స్థానికులను కలచివేశాయి.ఈ యొక్క సంఘటనపై బెజ్జంకి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

- తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీంలీడర్ వేముల శ్రవణ్



ప్రజావాణి మోతే జూన్ 12:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు మరియు సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ నీటి సంరక్షణ, గంజాయి డ్రగ్స్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల పై అవగాహన తదితర అంశాలపై మోతే మండల హెడ్ క్వార్టర్లు, వివిధ గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మామిళ్ళగూడెం గ్రామ సర్పంచ్ నాగమణి వీరాస్వామి , సెక్రెటరీ కవిత , ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి వార్డు మెంబెర్ గంగరాజు ,ఆశవర్కర్ సుభద్ర,గ్రామ ప్రజలు మధు, యల్లారెడ్డి గ్రామ సిబ్బంది మరియు కళాకారులు టీం లీడర్ వేముల శ్రవణ్, వెన్నెలనాగరాజు, లక్ష్మి, సైదులు, వేణు, స్రవంతి, శిరీష,ప్రియాంక, ప్రియదర్శిని, ఇంద్రజ పాల్గొన్నారు

# పాపయ్యపేటలో బడిబాట కార్యక్రమం



చెన్నారావుపేట జూన్ 12 ప్రజావాణి మండలంలోని పాపయ్యపేట స్థానిక నాయకపోడు కాలనీ, తండాలలో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో 'బడిబాట' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బొమ్మెర సతీష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళి డబ్బులు వృథా చేసుకోవద్దని, తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు లేకుండా పిల్లలను సర్కారు బడులకే పంపాలని కోరారు. ఉపాధ్యాయులు సమర్థవంతంగా విధులను నిర్వహిస్తూ ఉత్తమ ఫలితాలకై కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుడికి ఇబ్బంది లేకుండా ప్రహరీ గోడ కట్టండి



కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 12. :పెద్దమ్మ గుడికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రహరీ గోడ నిర్మించాలని ముదిరాజ్ సంఘం నాయకులు కమాన్ పూర్ మండలం గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాశి మల్ల సుధాకర్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.పాత ఐబి బంగ్లా గల ప్రాంతంలో గతంలో సమ్మక్క సారలమ్మ, ముదిరాజ్ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయం, తోపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల లను నిర్మించారు. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 9 లక్షల రూపాయలు ప్రహరీ గోడ నిర్మాణానికి మంజూరయ్యాయి. దీంతో ఆ ప్రహరీ కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముగ్గు వేసేందుకు ప్రభుత్వ అధికారులు సిద్ధమయ్యారు. కాగా ఈ ప్రహరీ గోడ నిర్మిస్తే తమకు బోనాలు తెచ్చే సమయంలో ఇబ్బందికరంగా మారుతుందని ప్రహరీ గోడను లోపలి భాగాన జరిపి కట్టుకోవాలని ముదిరాజులు ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ కు వినతిపత్రం అందజేశారు. కాగా తాను ఈ వినతి పత్రాన్ని తమ పై అధికారులకు తెలియజేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు కందుల ఓదెలు,ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు,ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్, వార్డు సభ్యుడు పిడుగు ఎల్ఐసి సది,నాయకులు జంగిలి కనకయ్య,పిడుగు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలు.



కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 12ప్రభుత్వ కళాశాలలోనే సకల సౌకర్యాలు ప్రభుత్వం కలుగజేస్తుందని కమాన్ పూర్ మండలం పెంచికలపేట సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అన్నారు. శుక్రవారం పెంచికల పేట్ ప్రాథమికోన్నత పాఠశాలలో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల విశిష్టత గురించి ఇంటింటికి తిరుగుతూ వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫారాలు షూస్ తదితర వాటిని ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే పాఠాలు నేర్పడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చొప్పరి శేఖర్, తో పాటు చింతల శ్రీనివాస్ , కొత్తపల్లి సతీష్,నాగరాజు, ఉపాధ్యాయులు శంషుద్దీన్, శంకర్, గౌస్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని నామరూపాలు లేకుండా చేసేందుకు కుట్రలు..

- వరుస కుంభకోణాలకు తెరలేపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- 40లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉందనేది ఒక ఫేక్ మాత్రమే.
- పనికిరాని బొగ్గు..మట్టి పెల్లలు,బండలనే బొగ్గు అని చూపిస్తున్నారు.
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపాటు.







గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి జూన్12సింగరేణి సంస్థను నామరూపాలు లేకుండా చేయడం కోసమే దుర్మార్గమైన ప్రయత్నాలు జరుగుతున్నాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.రామగుండం అర్జీ వన్ ఓసిపి 5 లో శుక్రవారం రామగుండం బొగ్గు నిల్వలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్,టీజిబికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, కలిసి ఆయన పరిశీలించి ప్రభుత్వం చూపిస్తున్న బొగ్గు నిల్వలు లెక్కల వాస్తవాలు వివరించారు.సింగరేణి సంస్థలో వరుస కుంభకోణాలతో సంస్థనే ప్రశ్నార్థకం చేసేలా దోపిడి జరుగుతాందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరుస కుంభకోణాలకు తెరలేపుతోందన్నారు. ఒకప్పుడు సింగరేణి సంస్థ ఈప్రాంతంలో అనేక మంది పేదవాళ్లకు ఉద్యోగాలు ఇచ్చిన సంస్థ అని,లక్షల కుటుంబాలు బ్రతుకుదెరువు చూపించిన సంస్థ అని ఆయన వివరించారు.కానీ ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీ కాంట్రాక్టర్లు,సోలార్ పవర్ ప్లాంట్,డెటోనేటర్ కాంట్రాక్ట్,పవర్ ప్రాజెక్టుల విషయంలో కుంభకోణాల పరంపర కొనసాగిస్తుందని ఆరోపించారు.అధికారిక లెక్కలు సింగరేణి వెబ్సైట్ ఉన్న లెక్కల ప్రకారం ఆర్జీ వన్ ఓసీ 5లో ఆరులక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వ చేసి ఉందని, సింగరేణి వ్యాప్తంగా ఆయా గనులపై నలభై లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వ ఉందని లెక్కల్లో ఉందన్నారు. ప్రస్తుతం మూడు లక్షల అరువై వేల టన్నులు అని చెప్తున్నారని,కానీ ఇక్కడ మొత్తం మట్టి బెడ్డలు బండలు పనికి రాని వాటిని కుప్పలు చేసి బొగ్గు అని చూపించే ప్రయత్నం చేస్తున్నారని, కేవలం ఇక్కడ 50వేల మెట్రిక్ టన్నులు కూడా ఉన్నట్లు కన్పించడం లేదన్నారు.సంస్థను సర్వనాశనం చేయడంతో పాటు కార్మికుల జీవితాలు, ఆర్థిక అభివృద్దితో ఆటలు ఆడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర మఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి నేతృత్వంలోనే అనేక అరాచకాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.ఇక్కడ 40లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉందనేది ఒక ఫేక్ అని ఆయన అన్నారు.నిల్వలు ఎక్కడెక్కడ చూపిస్తున్నరో అక్కడ ఇదే పరిస్థితి ఉందన్నారు.ఈ విషయంపై సీబిఐ ఎంక్వైరీ జరుపాలని, లేని బొగ్గును ఎలా సృష్టిస్తరో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజాధనాన్ని వృదా చేయడంలో ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం చేస్తుందో అర్థం అవుతుందన్నారు.సింగరేణి ప్రజల ఆస్తి అని ఆ ఆస్తిని కాపాడాల్సిన బాధ్యత ప్రభత్వంపై ఉందన్నారు.కాగా ఇటీవల గోదావరిఖనికి వచ్చిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పలు విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారని,అందులో ముఖ్యంగా డిపెండెట్ ఉద్యోగాల విషయాన్ని ప్రస్తావించారని,నాలుగు వందల మంది కార్మికులను అన్‌ఫిట్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారనే విషయాన్ని వెల్లడించారని, ఈ క్రమంలో అధికారులు ఈ విషయం బయటకు వస్తే పరువు పోతుందని జాగ్రత్త పడుతున్నారని,రెండు రోజుల్లో కార్మికులకు ఉద్యో గనియామక పత్రాలు ఇచ్చేందుకు సిద్దం అవుతున్నారని తెలిపారు. వరుస కుంభకోణాలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# యాదగిరిగుట్ట ఏడవ వార్డులో డ్రై డే - ఫ్రై డే...

- ప్రతి శుక్రవారం డ్రై డే - ఫ్రై డే కార్యక్రమం నిర్వహించాలి.
- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 12యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పురపాలక సంఘం పరిధిలోని స్థానిక 7వ వార్డులో నిర్వహించిన "డ్రై డే – ఫ్రైడే" కార్య క్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలో ప్రతి శుక్రవారం రోజున డ్రై డే ఫ్రై డే కార్యక్రమాన్ని సమర్థ వంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని అన్నారు. ఇళ్లలోని నీటి ట్యాంకులు , పాత డబ్బాలు , పాత్రలు వంటి వాటిలో నిల్వ ఉండే నీటిని పూర్తిగా తొలగించి శుభ్ర పరచాలని సూచించారు. అలాగే కూలర్లను తరచుగా శుభ్రం చేయడం , కొబ్బరి చెక్కలు , పాత టైర్లు వంటి వ్యర్థాలను తొలగించడం ద్వారా దోమల పెరుగుదలను అరి కట్టవచ్చన్నారు. ప్రతి కాలనీలో పారిశుద్ధ్య కార్య క్రమాలు చేపట్టడంతో పాటు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి కి కారణమయ్యే దోమలు శుభ్రమైన నిల్వ నీటిలోనే పెరుగుతాయని , వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాలనీలలో ఉన్న ఓపెన్ డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని అధికారులకు సూచించారు. దోమల నివారణ చర్యలను నిరంతరం కొనసాగించాలని చెప్పారు. అనంతరం కాలనీలో అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి , మున్సిపల్ సిబ్బందితో వీలైనంత త్వరగా డ్రైనేజీ వ్యవస్థ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు , స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఐటి లో సీటు సాధించిన కమాన్ పూర్ విద్యార్థిని



కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 12:ఐఐఐటి హైదరాబాద్ లో కమాన్‌పూర్ విద్యార్థిని సీటు సాధించారు,దేశం లోని మొత్తం నవోదయ విద్యాలయ విద్యార్థులు పోటీ పడగా తెలంగాణ నుంచి ఒకే ఒక్క అమ్మాయి ఎంపిక అయింది.టి జి ఎస్సెట్ 2026 రాష్ట్ర స్థాయిలో 3452 ర్యాంకు పొన్నం రాజ మేఘన సాధించింది. కమాన్‌పూర్ గ్రామ నివాసులు పొన్నం పరశురాములు సువర్ణ దంపతుల కుమార్తె అయిన ఈ విద్యార్థిని తన ప్రతిభ తో సిర్పూర్ కాగజ్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదివి ఈ ఎఫ్ సెట్ లో ఉత్తమ ర్యాంక్ సంపాదించి ఇప్పుడు ఐ ఐ ఐ టి హైదరాబాద్ లో సీటు సాధించటం పట్ల తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు, గ్రామీణ ప్రాంత విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్ర స్థాయిలోనూ తమ ప్రతిభను చాటగలరని కమాన్‌పూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని పొన్నం రాజ మేఘన నిరూపించింది. పొన్నం రాజ మేఘన, క్రమశిక్షణతో కూడిన చదువు, నిరంతర శ్రమ,స్పష్టమైన లక్ష్యంతో ఈ విజయాన్ని అందుకోవడం విశేషంగా నిలిచింది.తీవ్ర పోటీ నడుమ దేశ వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పోటీ పడగా,ఐ ఐఐటి హైదరాబాద్ లో సీటు సాధించడం ఆమె ప్రతిభకు నిదర్శనంగా భావిస్తున్నారు.పొన్నం రాజ మేఘన విజయంపై గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు,సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామీణ నేపథ్యం ఉన్నప్పటికీ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని ఆమె నిరూపించిందని పలువురు ప్రశంసిస్తున్నారు.ఈ సందర్భంగా రాజ మేఘన మాట్లాడుతూ..తల్లిదండ్రుల ప్రోత్సాహం ,ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, సమయపాలనతో కూడిన ప్రణాళికాబద్ధమైన చదువే తన విజయానికి కారణమని తెలిపింది.భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవడమే తన లక్ష్యమని పేర్కొంది.కమాన్‌పూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.గ్రామ ప్రజలు, విద్యార్థి సంఘాలు రాజ మేఘనకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాయి.

# హన్మన్ వాడలో డ్రై డే - ఫ్రై డే కార్యక్రమం...

- పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్.







యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 12:యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ 'డ్రై డే – ఫ్రై డే ' కార్యక్రమంలో భాగంగా భువనగిరి పట్టణ ఆరోగ్య కేంద్రం పరిదిలోని హన్మన్ వాడ కాలనీలో పర్యటించి మురికి నీటి నిల్వలను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమానికి పట్టణ ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఆరోగ్య సిబ్బంది , ఆశ కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ తుమ్మల నగేష్ యష్మిన్ , 7వ వార్డు కౌన్సిలర్ జంగిటి వినోద్ , 18వ వార్డు కౌన్సిలర్లతో కలిసి పట్టణంలోని మురికి నీరు నిల్వ ఉన్న గృహాలలోని ప్రజలను చైతన్య వంతం చేయడం జరిగింది. వచ్చే వర్షా కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. వారానికి ఒక్క రోజు మంచి నీటి ఆవాసాలను శుభ్రం చేసి , ఆరబెట్టాలని ఈ చర్యల ద్వారా దోమల లార్వాను,పెరగకుండా నివారించ వచ్చునని సూచించారు. మురికి నీటి గుంతలలో దోమలు పెరగడానికి అవకాశం ఉంటుందని ఇలాంటి ప్రదేశాలను మట్టి తో పూడ్చి వేయాలని , పెద్ద నీటి గుంతలను ఆయిల్స్ బాల్స్ తో దోమలు పెరగ కుండా చూడాలని తెలిపారు. వాడిన వస్తువులు , కొబ్బరి చిప్పలు , కుండలు , పెంకులు కూలర్లలోని నీరును శుభ్రం చేయాలి లేదా నీరు నిల్వ కాకుండా చూడాలని – దీని ద్వారా దోమ కాటు నుండి రక్షించ వచ్చునని సూచించారు. మలేరియా , డెంగ్యూ , చికెన్ గున్యా,ఫైలేరియా లాంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చునని డి ఎం హెచ్ ఓ స్థానిక ప్రజలకు సూచించారు.

# పీఎం జన్మన్ హౌసింగ్ కాలనీ నిర్మాణాలపై విచారణ జరిపి నాణ్యమైన పనులు చేపట్టాలి: సీపీఎం నాయకులు

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం, జూన్ 12:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం గండి కొత్తగూడెం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం కొండరెడ్డి గిరిజనులకు మంజూరు చేసిన పీఎం జన్మన్ హౌసింగ్ కాలనీలో నిర్మించిన ఇళ్ల నాణ్యతపై వెంటనే విచారణ జరిపి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు.ఏ మేరకు డిప్యూటీ ఎంపీడీఓ ఎం. వి. వి ఎస్. ప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకులు పొడియం రామారావు మాట్లాడుతూ గండి కొత్తగూడెం గ్రామంలో ఇప్పటికే నాలుగు సార్లు గ్రామసభలు నిర్వహించినప్పటికీ, గ్రామస్తులు ప్రస్తావించిన సమస్యలకు ఇప్పటి వరకు పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో తాగునీరు, గృహ నిర్మాణాలు, మౌలిక సదుపాయాల సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని విమర్శించారు.పీఎం జన్మన్ హౌసింగ్ కాలనీలో ఇటీవల నిర్మించిన ఇళ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని తెలిపారు. వర్షాలు పడుతున్న సమయంలో కొత్తగా నిర్మించిన ఇళ్ల పైకప్పులు కారుతున్నాయని, నిర్మాణాల్లో నాసిరకం సామగ్రి ఉపయోగించడం వల్ల భవనాలు కూలిపోయే ప్రమాదం



నెలకొన్నదని అన్నారు. ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించి ప్రారంభించకముందే శిథిలావస్థకు చేరుకోవడం ఆందోళన కరమని పేర్కొన్నారు.ఈ సమస్యలను కొండరెడ్డి గిరిజనులు గ్రామసభల్లో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి కూడా గ్రామాన్ని సందర్శించి పరిశీలించలేదని ఆరోపించారు. దీంతో కాలనీలో నివసించాల్సిన కుటుంబాలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నాయని చెప్పారు.ప్రభుత్వం వెంటనే ప్రత్యేక బృందాన్ని నియమించి నిర్మాణాల నాణ్యతను పరిశీలించాలని, లోపభూయిష్టంగా నిర్మించిన ఇళ్లను కాంట్రాక్టర్ల ఖర్చుతోనే మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో గిరిజన ప్రాంతాల్లో చేపట్టే నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, కొత్త హ్యాండ్ బోర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ప్రస్తుతం ఉన్న పాత బోర్లకు కేసింగ్ పనులు చేపట్టి ప్రజలకు నిరంతర తాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే గతంలో రేషన్ బియ్యాన్ని గ్రామంలోకి ఇస్తామని మాట ఇచ్చి మళ్ళీ 7కిలోమీటర్లు దూరంలో ఉన్న పెద్దార్కూర్ గ్రామానికి వెళ్లి రావాల్సి వస్తుందని అన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చకుంటే ప్రజా ఉద్యమం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు, బాబు బొరయ్య, మాజీ సర్పంచ్ మడకం నాగమణి, మండల కమిటీ సభ్యులు తెల్లం తమ్మయ్య, శాఖ సభ్యులు తొండ లక్ష్మణ్, ఉయ్క కన్నయ్య, కన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపనకే పరిమితమైన నేలకొండపల్లి ప్రాంతీయ పశువైద్యశాల

- 8 నెలలు గడిచిన అతి గతి లేని వ్యవహారంపై పశువుల యజమానుల అసహనం...?





**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి జూన్ 12:** మూగజీవాల కు వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రాంతీయ వైద్యశాలకు ఎస్ డి ఎఫ్ నిధులు ద్వారా సుమారు 25 లక్షల రూపాయల అంచనావ్యయంతో ది 14 /8/2025న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లాంఛనంగా శంకుస్థాపన చేసినట్లు మండల ప్రజలు స్థానిక పశు యజమానులు అంటున్నారు. ఇప్పటికీ శంకుస్థాపన జరిగి సుమారు ఎనిమిది నెలలు జరుగుతున్నప్పటికీ నేటికీ పశువైద్యశాల అందుబాటులోకి రాకపోవడంతో పశు యజమానులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిసింది. సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించాల్సిన పశు వైద్యశాల నేటికీ అతి గతి లేకుండా ఉండటంతో శంకుస్థాపనలు శంకుస్థాపనలు గానే మిగిలిపోయాయనే ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలో నిధులు మంజూరై పశు వైద్యశాల నిర్మాణం చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రభుత్వం స్పందించి త్వరితగతిన నేలకొండపల్లి ప్రాంతీయ పశువైద్యశాలను అందుబాటులోకి తీసుకోని రావాలని పలువురు రైతులు స్థానిక మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రీ-ప్రైమరీ స్కూళ్లలో తాత్కాలిక ఉద్యోగాల భర్తీ

- ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం
- చెన్నారావుపేట ఎంఈఓ మానుపాటి పాపమ్మ వెల్లడి

**చెన్నారావుపేట జూన్ 12 ప్రజావాణి** మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలు ప్రీ-ప్రైమరీ స్కూళ్లుగా ఎంపికయ్యాయని, వాటిలో తాత్కాలిక ప్రాతిపదికన ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) మానుపాటి పాపమ్మ తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు చెన్నారావుపేట ప్రైమరీ స్కూల్, కొనాపురం ప్రైమరీ స్కూల్,ఎల్లాయిగూడెం యూపీఎస్, తిమ్మరాయినీ పహాడ్ ఎస్సీ కాలనీ ప్రైమరీ పాఠశాలలు ప్రీ-



ప్రైమరీలుగా ఎంపికయ్యాయని శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పేర్కొన్నారు. ఇన్‌స్ట్రక్టర్ ఇంటర్మీడియట్‌తో పాటు డిప్లొమా ఇన్ ప్రీ-ఎడ్యుకేషన్/నర్సరీ ఎడ్యుకేషన్/రెండేళ్ల ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్/బీఈడీ నర్సరీ చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుంది. వేతనం నెలకు రూ. 8,000 వేలు,ఆయా ఏడో తరగతి ఉత్తీర్ణులైన మహిళలు అర్హులు. వేతనం నెలకు రూ. 6,000 వేలు,అభ్యర్థుల వయస్సు 18 నుండి 44 ఏళ్ల లోపు ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, ఎక్స్‌సర్వీస్‌మెన్ మహిళలకు 5 ఏళ్లు, దివ్యాంగులకు 10 ఏళ్ల వయోసడలింపు కలదు. ?దరఖాస్తు చేసుకునే మహిళలు తప్పనిసరిగా ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో నివసించేవారై ఉండాలి. సంబంధిత పాఠశాల వార్డు పరిధిలోని వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తారు. అర్హత గల అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తుకు,రెండు సెట్ల విద్యా అర్హతల జిరాక్స్ పత్రాలను జతచేసి, ఈనెల 19వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు స్థానిక ఎంఈఓ కార్యాలయంలో సమర్పించాలని పాపమ్మ కోరారు.

# అమెరికా తెలుగు మహాసభలకు మామిడాలపల్లి సర్పంచ్‌కు ఆహ్వానం






మామిడాలపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ రామోజు చంద్రమౌళి గారికి అమెరికాలో జరగనున్న తెలుగు మహాసభలకు గౌరవ అతిథిగా ఆహ్వానం అందింది. హైదరాబాద్‌కు చెందిన తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా చంద్రమౌళి గారు మాట్లాడుతూ, జూలై 26వ తేదీ నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు అమెరికా పర్యటనలో పాల్గొననున్నట్లు తెలిపారు. అక్కడ జరిగే తెలుగు మహాసభల్లో పాల్గొని గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను అధ్యయనం చేసి, ఉపయోగకరమైన సూచనలు, సలహాలను సేకరించి మామిడాలపల్లి గ్రామ అభివృద్ధికి వినియోగిస్తానని పేర్కొన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలోని కళాకారులకు, వివిధ కళారూపాలకు మరింత ప్రోత్సాహం అందించే లక్ష్యంతో ఈ మహాసభలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా చంద్రమౌళి గారికి తార ఆర్ట్స్ అకాడమీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు అకాడమీ అధ్యక్షుడు సంకే రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎయిర్ పోర్టు నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన రైతులు

- ఆరు గ్రామాలకు చెందిన రైతులు ఎయిర్ పోర్టు కోసము భూములు ఇచ్చేందుకు అంగీకారం..
- జిల్లా కలెక్టర్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ల సమక్షం లో రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు..

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ ఉద్దానములో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణానికి రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. పలాస నియోజకవర్గంలో ఏర్పాటు చేయబోయే ఎయిర్పోర్టు కు అవసరమైన భూములను ఇవ్వడానికి బిడిమి, బహడపల్లి, బేతలపురం, రాంపురం, లక్కిపురం మరియు గంగువాడ గ్రామాల నుండి చాలామంది రైతులు శుక్రవారము మధ్యాహ్నం పలాస ఆర్టీవో కార్యాలయంలో కలెక్టర్ ఎమ్మెల్యే శిరీష , జాయింట్ కలెక్టర్ మరియు ఆర్డీవోగారి సమక్షంలో రైతులు పక్షాన భూముల నష్టపరిహారము, తోటలకు సంబంధించిన నష్టపరిహారం మరియు ఉద్యోగ భద్రత వంటి అనేక విషయాల మీద అర్థవంతమైన చర్చలతో అధికారులు ఇచ్చిన మాట ప్రకారం వారి యొక్క సమ్మతిని తెలియజేస్తూ భూములు ఇవ్వడానికి అంగీకరిస్తూ మిగిలిన రైతులకు కూడా ఈ విషయాల మీద స్పష్టమైన సమాచారం తెలియజేసి త్వరితగతిన ఈ కార్యక్రమం కార్యరూపం దాల్చడానికి సహకరిస్తామని తెలియజేయడం జరిగింది.



దీనితో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి ముందడుగు పడింది ఇదే స్ఫూర్తితో అభివృద్ధిని కాంక్షిస్తూ భావితరాల కోసం మిగతా రైతులు కూడా ముందుకు రావాలని నియోజక వర్గ అభివృద్ధిలో మీరంతా భాగస్వాములు కావాలని గౌరవ శాసన సభ్యులు శ్రీమతి గౌతు శిరీష గారు కోరడం జరిగింది.రైతులు చెప్పిన అనేక విషయాల మీద సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తప్పనిసరిగా రైతుల కోరిక మేరకు వారిని సంతృప్తి కలిగే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి ముందుకు వెళ్లడమే కాకుండా ఆయా గ్రామాల సమగ్ర అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమమునకు హాజరైన రైతులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.





# చిలుకూరు పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం

- డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు
- డ్రగ్స్ తో జీవితం మసి వాటిని మానేస్తే ఖుషీ ఎస్ఐ హనుమా నాయక్

**చిలుకూరు జూన్ 12(ప్రజావాణి):** ప్రజాపాలన బి ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు చిలుకూరు మండల సీతారాంపురం గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు స్థానిక ఎస్ఐ హనుమా నాయక్ హాజరై మాట్లాడారు. మన సమాజం నుండి డ్రగ్స్, గంజాయిని నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది అన్నారు, గంజాయి వియోగం వల్ల మన పిల్లలు, యువత అనారోగ్యాలకు గురైతున్నారు, దీని వల్ల బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో అందరూ భాగస్వామ్యమై పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి అన్నారు. పోలీసు నిత్యం తనిఖీలు నిర్వహిస్తారని, గంజాయి అలవాటు,రవాణా పై నిఘా ఉంచాం.అనంతరం స్థానిక ప్రజలతో డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.





# జర్నలిస్టుల అభ్యున్నతికి కృషి

- తొర్రూర్ డివిజన్ కేంద్రంలో టీజేఏ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**తొర్రూరు జూన్ 12(ప్రజావాణి)** మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు డివిజన్ కేంద్రంలో శుక్రవారం స్థానిక విశ్రాంతి భవనంలో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ ( టీజేఏ) సభ్యత నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొని సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగింది. శుక్రవారం ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు, డబల్ బెడ్ రూమ్ లు, ఇండ్ల స్థలాలు, తెలంగాణ ప్రభుత్వం తక్షణమే అంద చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల



సంక్షేమ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అలాగే జర్నలిస్టుల రక్షణ కోసం కమిషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పంతం



విజయేందర్, తండ రవి, మహంకాళి వెంకటేశ్వర్లు, పున్నం సారయ్య, వేర్పుల మహేందర్, మహమ్మద్ బషీర్, మద్దెల సురేష్, మంగళపెల్లి నాగరాజు, గాదె కృష్ణ, వెలిశాల శ్యామ్, ధర్మారపు యాకయ్య. తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరు శివారులో శాసన స్థంభం గుర్తింపు





**నంగునూరు, జూన్ 12:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శాసన స్థంభాన్ని ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కొలిపాక శ్రీనివాస్ శుక్రవారం గుర్తించారు. నంగునూరు గ్రామ శివారులో పప్పు సురేందర్ రెడ్డికి చెందిన వ్యవసాయ భూమిలో దీనిని గుర్తించినట్లు కొలిపాక శ్రీనివాస్ వెల్లడించారు. తెల్ల గ్రానైట్ రాయితో చెక్కిన ఈ స్తంభం మీద నలువైపులా మహావీరుని శిల్పాలు చెక్కి ఉన్నాయి. జైన శిల్పాల పైన సూర్య, చంద్రుల శిల్పాలు చెక్కి ఉన్నాయి. ఇందులో అక్షరాలు చెదిరిపోయి అచ్చు తీయడం కుదరలేదని శ్రీనివాస్ తెలిపారు. ఈ స్తంభం మూల స్థంభం అని చెప్పారు. దానిపైన అక్షరాలు చూశామని స్థానిక గొర్రెల కాపరులు తెలిపారు. నంగునూరులో లభించిన ఏకైక శాసనం చెదిరి పోవడం దురదృష్టకరమని శ్రీనివాస్ అబిప్రాయపడ్డారు. దీని శైలి ఆధారంగా ఇది చాళుక్యుల కాలానికి చెందినదని నిర్ధారించ వచ్చునని చెప్పారు. నంగునూరు ఒక పెద్ద జైన కేంద్రం అని చెప్పడానికి మరొక ఆధారం ఈ శాసన స్థంభమని పేర్కొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ మహాసభకు భారీగా తరలిన టీడీపీ శ్రేణులు



**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 12** తిరుపతి పట్టణంలో నిర్వహించిన “రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం” మహాసభకు చౌడేపల్లి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. నియోజకవర్గ నాయకులు మాదిరాజు లక్ష్మణరాజు (పతి రాజు), మాదిరాజు ప్రదీప్‌రాజు ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల నుంచి తెలుగు తమ్ముళ్లు ప్రత్యేక వాహనాల్లో తిరుపతికి బయలుదేరారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు వివరించడమే మహాసభ ముఖ్య ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పార్టీ జెండాలతో నినాదాలు చేస్తూ ఉత్సాహంగా సభకు తరలివెళ్లారు.రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో సాధించిన ప్రగతి, భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతంపై మహాసభలో చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల రామచంద్రయ్య, వేలూరు సుబ్రహ్మణ్యం, కార్తీక్, పవన్ కుమార్, బోయకొండ శివప్ప, రామకృష్ణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చౌడేపల్లి మండలం నుంచి విశేష సంఖ్యలో పార్టీ శ్రేణులు మహాసభకు హాజరుకావడం విశేషం.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ జక్కా అశోక్



చెన్నారావుపేట జూన్ 12 ప్రజావాణి మండలంలోని జల్లి గ్రామానికి చెందిన అంబాల క్రాంతి-మమత దంపతుల కుమార్తె శారీ ఫంక్షన్ శుభకార్యానికి బిఆర్ఎస్ పార్టీ చెన్నారావుపేట మండల ఎన్నికల కన్వీనర్, మాజీ ఎంపీపీ జక్కా అశోక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారిని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు.?ఈ కార్యక్రమంలో జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్, ఉపసర్పంచ్ మెరుగు బాబు, సొసైటీ డైరెక్టర్ బషీర్, నాయకులు నూనె భాస్కర్, జంపయ్య, దొంతరబోయిన కొమ్మలు, వార్డు మెంబర్లు రఘు, అంబాల బిక్షపతి, గంధం భాస్కర్, ఎండి నిజాం, నీలం రమేష్, కొర్ర మోహన్, రవీందర్, సురేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవార్లకు లలితా సహస్ర పారాయణమువిష్ణు సహస్ర పారాయణము కుంకుమ పూజలు చేసినమహిళలు

- ఆలయ ప్రధాన అర్చలు వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో మహిళా సోదరీమణులు భక్తులు





జమ్మికుంట జూన్ 12 ( ప్రజావాణి)జమ్మికుంటలో అతి పురాతనమైన శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంటలో అధిక జ్యేష్ట మాసం పురుషోత్తమ మాసం సందర్భంగా గత నెల రోజులుగా అన్నపూర్ణ సేవా సమితి భవాని భజన మండలి మహిళ సోదరీమణుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ప్రదోషకాలంలో అమ్మవార్లకు లలితా సహస్ర పారాయణమువిష్ణు సహస్ర పారాయణము కుంకుమ పూజలు నిర్వహించబడు చున్నవి ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులుభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయుచున్నారు ఈ కార్యక్రమం చివరి రోజైన 15/6/2026 సోమవతి అమావాస్య సందర్భంగా మహిళా సోదరీమణు చే అమ్మవార్లకు లక్ష కనకాంబరం పూలతో అర్చన లలిత సంపుటి పారాయణంవిష్ణు సహస్ర పారాయణము ఉదయం 9 గంటలకు ఆలయ ప్రధాన అర్చలు వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడును ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయగలరని మనవి

# న్యాయ సేవా సంఘం అధ్యక్షులు సివిల్ జడ్జి యు. మాదిరీ ఆధ్వర్యములో బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం జరిగింది.








పలాస ప్రజావాణి ప్రతినిధి :ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పలాస మండలం న్యాయ సేవా సంఘం అధ్యక్షులు మరియు జూనియర్ సివిల్ జడ్జి యూ. మాధురి ఆదేశాలపై న్యాయవాదుల బృందం మరియు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ తో కలసి సంయుక్తంగా పలాస కాశీబుగ్గ లో గల కొన్ని జీడిపిక్కల ఫ్యాక్టరీలను, మెకానిక్ షెడ్లను పరిశీలించడం జరిగింది. ఏ జీడిపప్పు ఫ్యాక్టరీలలోను మరియు మెకానిక్ షెడ్లలోను బాల కార్మికులు లేరని ధ్రువీకరించు కోవడం జరిగింది 18 సంవత్సరాలలో బాలలను గల పనిలో పెట్టుకోరాదని వాళ్ళందరూ పాఠశాలలో చదువుకోవాలని వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బి .కేర్ పట్నాయక్, జిఎంఎస్ అనిల్ రాజ్, కే లోకేశ్వరరావు మరియు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి విజయకుమార్ మరియు వాళ్ల సిబ్బంది పారా లీగల్ వాలంటార్ డి. అనంత్ పాల్గొన్నారు.

# కన్నెపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం



ప్రాజావాణి,జూన్ 12: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని కన్నెపల్లి గ్రామంలో ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ సహకారంతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మోర్లే పార్వతి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోర్లే పార్వతి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, సీసీ రోడ్డు నిర్మాణం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, వెంటనే స్పందించి కన్నెపల్లి గ్రామానికి సీసీ రోడ్డు మంజూరు చేయించడంలో సహకరించిన ఎమ్మెల్సీ దండే విఠల్‌కు గ్రామ ప్రజల తరఫున ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు చెన్నూరి తిరుమలేష్, సోనులే గణపతి, యువ నాయకులు మోర్లే పాండురంగ్, మోర్లే రాజు, జునారి శంకర్, మందడే విజయ్, గ్రామ పెద్దలు కోకోడే పెంటు, నాగోశే నానయ్య, సెండే నానయ్య, సెండే బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

# కంషేట్పల్లి లో యువకులకు క్రికెట్ కిట్ అందజేసిన ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్.



నస్రుల్లాబాద్ జూన్ 12 (ప్రజావాణి) నస్రుల్లాబాద్ మండల పరిధిలో శుక్రవారం కంషేట్ పల్లి గ్రామంలో యువకులకు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ క్రికెట్ కిట్టు పంపిణీ చేశారు. జిల్లా కౌన్సిలర్ నెంబర్ అధ్యక్షుడు సున్నం సాయిలు చేతుల మీదుగా క్రికెట్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాలను ట్రస్ట్ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. జిల్లా కౌన్సిలర్ నెంబర్ సాయిలు. ఉపసర్పంచ్ రామ్మోహన్, ప్రశాంత్ గౌడ్. అలపాటి హరికృష్ణ, మేతరి శంకర్, శివరాత్రి వెంకటి, వడ్ల కాశి, వడ్ల భాస్కర్ రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మనబడి--మన పండుగ ఘనంగా నిర్వహణ

- విద్యార్థులకు ఉచిత కిట్లు, యూనిఫాంలు పంపిణీ





మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 12చౌడేపల్లి మండలంలోని ఎంపీపీ యూపీఎస్ కోటూరు పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "మనబడి--మన పండుగ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నూతనంగా పాఠశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులను పూర్వ విద్యార్థులు పూలమాలలతో సాదరంగా ఆహ్వానించి, పాఠశాల వాతావరణాన్ని పరిచయం చేస్తూ వారిలో ఆత్మీయతను పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు, ఉచిత యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ పంపిణీ చేశారు. గ్రామ పెద్ద, మాజీ సర్పంచ్ చంద్రమౌళి మరియు విద్యార్థుల తల్లిదండ్రుల చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయుడు బళ్ళాపురం మురళి విద్యార్థులకు కిట్లను అందజేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టి ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబు, రమేష్, రమణ, ఆర్‌కే, భాగ్యలక్ష్మి, ఉషశ్రీ, తేజస్విని, శివకుమార్, షాహిన్, రమణమ్మతో పాటు గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా వక్తలు కోరారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు ర్యాలీ విజయవంతం -- పాల్గొన్న ప్రజలు, నాయకులకు కృతజ్ఞతలు





మన ప్రజావాణి పుంగనూరు, జూన్ 12మాజీ ముఖ్యమంత్రి వై . యస్ . జగన్ మోహన్ రెడ్డి పట్ల అభిమానాన్ని చాటుతూ, కూటమి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ పుంగనూరులో శుక్రవారం నిర్వహించిన "వెన్నుపోటుకు రెండేళ్లు" ర్యాలీ విజయవంతంగా జరిగింది. పార్టీ నాయకుల పిలుపు మేరకు పుంగనూరు నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హాజరయ్యారు. చౌడేపల్లి మండలం నుంచి కూడా భారీగా పార్టీ శ్రేణులు తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. పార్టీ కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి కార్యకర్త సమయం కేటాయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చౌడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు జి. నాగభూషణ రెడ్డి మాట్లాడుతూ, కార్యక్రమం విజయవంతానికి సహకరించిన పుంగనూరు నియోజకవర్గ ప్రజలకు, చౌడేపల్లి మండల నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎండను సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో హాజరై పార్టీ పట్ల తమ అంకితభావాన్ని చాటిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండల, గ్రామ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా విభాగ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయడం వల్లే కార్యక్రమం ఘన విజయాన్ని సాధించిందన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ కార్యక్రమాల్లో ఇదే ఉత్సాహం, ఐక్యతతో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

"పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త చూపుతున్న నిబద్ధతే వైఎస్సార్సీపీకి బలమని, ఈ ర్యాలీ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని" నాగభూషణ రెడ్డి పేర్కొన్నారు.

# బిస్లరీ యాజమాన్యం కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తోంది: సీఐటీయూ

- అక్రమంగా డిస్మిస్ చేసిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి -- లేదంటే కలెక్టరేట్ ముట్టడి చేస్తాం: అతిమేల మాణిక్






పటాన్చెరు, జూన్ 12 ( ప్రజావాణి) :కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిస్లరీ ఇంటర్నేషనల్ పరిశ్రమ యాజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకోవడం నేరమా అని ఆయన ప్రశ్నించారు. అక్రమంగా విధుల నుంచి తొలగించిన కార్మికులను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో కలెక్టరేట్ ముట్టడికి దిగుతామని హెచ్చరించారు. ఐడీఏ పాశమైలారంలోని బిస్లరీ ఇంటర్నేషనల్ (వాటర్) పరిశ్రమ కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరగా, పరిశ్రమ ప్రధాన ద్వారం వద్ద కార్మికులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిమేల మాణిక్, గత ఎనిమిది నెలలుగా కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ప్రయత్నిస్తున్నప్పటికీ యాజమాన్యం నిరంకుశ వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ, కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న యాజమాన్యం వెంటనే తన మొండి వైఖరిని మార్చుకోవాలని ఆయన కోరారు. అక్రమంగా డిస్మిస్ చేసిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవడంతో పాటు, యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి వేతన ఒప్పందం కుదుర్చుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెం.6 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని పేర్కొన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న కార్మికులను రెచ్చగొట్టే చర్యలను యాజమాన్యం మానుకోవాలని, యాజమాన్యం అనుసరిస్తున్న మొండి వైఖరి కారణంగానే కార్మికులు చివరి ఆయుధంగా సమ్మె బాట పట్టాల్సి వచ్చిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తూ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రాజు, నాయకులు వెంకటేష్, యూనియన్ నాయకులు శేఖర్ రెడ్డి, నవీన్, నాగరాజు, ప్రవీణ్, సతీష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నువ్వలరేవులో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండకర్,ఎమ్మెల్యే గౌతు శిరీష లు...









పలాస ప్రజావాణి ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలోని వజ్రపు కొత్తూరు మండలం లోని నువ్వలరేవు గ్రామంలో సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండకర్ అలాగే ఇక్కడ ఎమ్మెల్యే గౌతు శిరీష లు వచ్చారు. మండలం నువ్వలరేవు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పలాస శాసనసభ్యులు శ్రీమతి గౌతు శిరీష , జిల్లా కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుండి వచ్చిన రెవెన్యూ సంబంధిత సమస్యలు, భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, భూముల రికార్డులు తదితర అంశాలపై అధికారులు వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందించడమే ఇటువంటి రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి" అని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# జిల్లా కోర్టు ఆవరణలో బాల కార్మిక నిషేధ పోస్టర్ ఆవిష్కరణ...

- ఆవిష్కరించిన జిల్లా కోర్టు కార్యదర్శి వి. మాధవి లత.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 12**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు ఆదేశాల మేరకు సంస్థ కార్యదర్శి వి.మాధవి లత శుక్రవారం రోజు ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో బాల కార్మిక నిషేధ పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కేసారం గ్రామంలోని కోళ్ల ఫారంను సందర్శించి కోళ్ల ఫారంలో పని చేస్తున్న కార్మిక కుటుంబాలతో మాట్లాడి ఐదుగురు



బాలలు పని చేస్తున్నట్టు గుర్తించి తదుపరి చర్యలకై కర్యాక్రమంలో పాల్గొన్న సహాయ కార్మిక శాఖ అధికారి రాజు , భువనగిరి రూరల్ ఎస్.ఐ శివ శంకర్ రెడ్డి , జిల్లా బాల సంరక్షణ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ న్యాయవాది ఎస్. సాయి శ్రీనివాస్ , చైల్డ్ లైన్ సిబ్బంది దశరథ , హరి బాబు , స్కోప్ ఎన్.జి.ఒ జిల్లా కోఆర్డినేటర్ సోమ నర్సయ్య , సభ్యులు అశ్విని , కార్మిక శాఖ సిబ్బంది , న్యాయ సేవా సంస్థ సిబ్బంది , పారా లీగల్ వాలంటీర్లు బి. రాం బాయి , కె.యాదయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని రైతు బజారు లోని పలు కూరగాయల వ్యాపారులకు న్యాయ సహాయ న్యాయవాది ఎన్. రాజశేఖర్ , కార్మిక శాఖ అధికారి రాజు బాల కార్మిక నిషేధ చట్టాన్ని వివరించి ప్రతి షాపు ఎదురుగా ' ఇక్కడ బాల కార్మికులు లేరు ' అని ఒక బోర్డును పెట్టాలని సూచించారు.

# ప్రజాదర్బార్ లో వచ్చిన ప్రతీ సమస్య పరిస్కరిస్తాం ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారమే లక్ష్యం రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్,ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి







**ప్రజావాణి ప్రతినిధి 12:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజక వర్గం రాజవొమ్మంగి మండలం ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రాధాన్యత ప్రకారం పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డ ఆమె క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల రహిత సమాజం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తుందని పేర్కొన్నారు. అలాగే పలు మౌళిక సదుపాయాలు కల్పన కోసం వినతులు రాగా సంబధిత అధికారులకు తక్షణమే పరిష్కారం చేయాలని ఆదేశించారు. మరికొన్ని సమస్యల పరిష్కారం కోసం రాగా ప్రాధాన్యత ప్రకారం పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. విద్యుత్ సౌకర్యం లేదని లోతట్టుగ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేయగా త్వరగా విద్యుత్ సరఫరా కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాల్లో నెలకొన్న ప్రతీ సమస్యా పరిష్కారం చేసే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇటీవల కాలంలో అనారోగ్యం పాలైన కిలాడి నూకరాజుకి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందించారు.కార్యక్రమంలో రాజవొమ్మంగి సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, తెదెపా నాయకులు వానపల్లి చిట్టిబాబు, గొర్లి సీతాంబరం, తేజ, బన్ను, ఊట చిన్నబాబు, రాజవొమ్మంగి మండల పరిషత్ అభివృద్ధి అధికారి లోకుల యాదగిరీశ్వరరావు పలు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ ర్యాలీ...

- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి.
- బాల కార్మిక వ్యతిరేక చట్టాల పోస్టర్ గోడపత్రిక ఆవిష్కరణ.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 12**యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం రోజు ఉదయం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాను బాల కార్మికులు లేని జిల్లాగా ప్రకటించు కోవాలని ,ఇందుకోసం మనమందరం కలిసి పని చేయాలని , బాల కార్మికులను పనిలో పెట్టుకునవారికి ఎలాంటి శిక్షలు ఉన్నాయో అవగాహన కార్యక్రమాలలో తెలియజేయాలని సూచించారు. స్కోప్ ఎన్జీవో రూపొందించిన బాల కార్మికుల చట్టాలు , శిక్షలకు సంబంధించిన పోస్టర్లను మరియు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శైలజ , ఏ ఎల్ ఓ






రాజు ,కళాశాల ప్రిన్సిపల్ అరుంధతి,న్యాయ సహాయ న్యాయవాది ఎన్.రాజశేఖర్,స్కోప్ ఎన్.జి.ఒ జిల్లా కోఆర్డినేటర్ సోమ నర్సయ్య , జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది యశోద , హర్ష , డీసీపీయు , చైల్డ్ లైన్ సిబ్బంది,సఖి , అంగన్వాడి టీచర్లు పిల్లలు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి

- 59,342 మంది రైతుల నుంచి 4.35 లక్షల మెట్రిక్ టన్నుల వరి సేకరణ
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 12:**జిల్లాలో యాసంగి 2025-26 సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లను రికార్డు స్థాయిలో పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం ఐడీఓసీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 59,342 మంది రైతుల నుంచి 4.35 లక్షల మెట్రిక్ టన్నుల వరిని కొనుగోలు చేసి రూ.1,031 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించినట్లు వెల్లడించారు. రైతులకు



చెల్లించాల్సిన మొత్తంలో ఇప్పటికే 93 శాతం చెల్లింపులు పూర్తయ్యాయని తెలిపారు.జిల్లాలో 18,191 ఎకరాల్లో సాగైన మొక్కజొన్న పంటలో భాగంగా 26 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసినట్లు తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వ భూముల ఆక్రమణలను సహించబోమని స్పష్టం చేసిన కలెక్టర్, ధర్మారం మండలంలోని బొమ్మారెడ్డిపల్లి, నరసింగాపూర్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి విముక్తం చేసినట్లు తెలిపారు. అలాగే జిల్లాలో మట్టి రవాణాపై నియంత్రణ చర్యలు చేపట్టినట్లు చెప్పారు.పెద్దపల్లి, రామగుండం అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల (ఏటీసీ)లో ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైందని, జూన్ 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మోడీ 12 ఏళ్ల సుపరిపాలనతో భారత్ విశ్వగురువైపు పయనం

- బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 12:**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గత 12 ఏళ్లుగా దేశం అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించిందని బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి అన్నారు.పెద్దపల్లి బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, 2014లో అవినీతి, విధానపరమైన స్థబ్దతతో ఉన్న దేశాన్ని నేడు ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. త్వరలోనే భారత్ మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించే దిశగా పయనిస్తోందన్నారు. స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా




యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు పెరిగాయని తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంతో రక్షణ రంగంలో స్వదేశీ తయారీ పెరిగి, భారత్ ఆయుధాల ఎగుమతి దేశంగా ఎదిగిందన్నారు.అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం భారతీయుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని, చంద్రయాన్ వంటి అంతరిక్ష విజయాలతో ప్రపంచవ్యాప్తంగా భారత్ ప్రతిష్ఠ మరింత పెరిగిందన్నారు. జాతీయ రహదారులు, వందేభారత్ రైళ్లు, మెట్రో వ్యవస్థలు, విమానాశ్రయాల విస్తరణతో మౌలిక వసతుల రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్, జల్ జీవన్ మిషన్, ముద్ర యోజన వంటి పథకాల ద్వారా పేదలు, రైతులు, మహిళలు, యువతకు ప్రత్యక్ష లబ్ధి చేకూరిందన్నారు. యూపీఐ, డీబీటీ వంటి డిజిటల్ వ్యవస్థల ద్వారా పారదర్శక పాలన సాధ్యమైందని పేర్కొన్నారు."వికసిత భారత్--2047" లక్ష్య సాధనకు ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని, కేంద్ర ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శివంగారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు అమరాగాని ప్రదీప్ కుమార్, దాడి సంతోష్, కందుల శ్రీనివాస్ తదితర నాయకులు, యువమోర్చ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మరియాపురంలో గ్రామంలో ఎమ్మార్పీఎస్ మహిళా కమిటీలు ఎన్నిక

- గ్రామ కన్వీనర్ గా బొడ్డు సుస్మిత కోకాన్వీనర్ అమ్మి గాళ్ళ శ్రీవాణి
- జిల్లా కో కన్వీనర్అధ్యక్షతన బుద్ధుల వాణి మాదిగ ఆధ్వర్యంలో మహిళ కమిటీలు







**జమ్మికుంట జూన్ 12 (ప్రజావాణి)** మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం చేగుర్తి గ్రామమైన ఆమ్లెట్ గ్రామం మరియాపురంలో మహిళా కమిటీ వేయడం జరిగినది ఎమ్మెస్పీ అధికార ప్రతినిధి దండు అంజయ్య మాదిగ అధ్యక్షతన బుద్ధుల వాణి మాదిగ కరీంనగర్ జిల్లా కో కన్వీనర్ మాట్లాడుతూ గ్రామ కన్వీనర్ గా బొడ్డు సుస్మిత కోకాన్వీనర్ అమ్మి గాళ్ళ శ్రీవాణి మాట్ల సునీత ఎమ్మార్పీఎస్ సాధించిన అభివృద్ధి పలాలను వివరించడం జరిగినది 32వ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జెండా గద్దె నిర్మించుకొని ఘనంగా జెండా ఎగురవేయాలని కోరినారు ఇట్టి గ్రామసభలో రూరల్ మండల కన్వీనర్ వడ్లూరి పోచన్న గొర్రె రాజన్న అమ్మిగల్ల బోధమ్మ మాట్ల సునీత మౌనిక మల్యాల అంజలి మల్యాల మమత వాడ పెద్దలు పాల్గొన్నారు

# బతుకమ్మ ఆడిన ఉపాధి హామీ పథకం మహిళలు



**ప్రజావాణి జూన్ 12. పుల్కల్ మండలం:**సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు పని ప్రదేశం వద్ద పని ముగిసిన తర్వాత బతకమ్మ ఆటలు ఆడుతూ ప్రజలను ఆకట్టుకున్నారు ఈ బతుకమ్మ ఆటలో జానపద గీతాలు పల్లె సుద్దులు ఇతర పాటలతో మహిళలు చిందులు వేస్తూ బతుకమ్మ ఆటను అంగరంగ వైభవంగా నిర్వహించారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వల్ల తమ గ్రామ నిరుపేదలము అందరూ కలిసి ఉపాధి హామీ పనులకు వెళ్లి ఎంతో కొంత సంపాదించుకొని తమ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు తమకు ఎల్లప్పుడూ పనులు చూపించడంలో తమ ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు గారికి వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఇకముందు కూడా ఎప్పటికీ తమ గ్రామంలో ఉపాధి పనులు ఎప్పటికీ జరగాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వి ష్ణయ్య పలు పార్టీల నాయకులు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# సదాశయ ఫౌండేషన్ కు నేత్రాలను దానం చేసి ఇద్దరి చూపును ఇచ్చినవిజయ

- నేత్రదాత కీ శే కొక్కుల విజయ సంస్మరణ సభ
- సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో నేత్రదాత కీ శే కొక్కుల విజయ(42) సంస్మరణ సభ





**జమ్మికుంట జూన్ 12 (ప్రజావాణి)** కరీంనగర్. జిల్లాఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామంలో సంస్మరణ సభను వారి నివాసంలో నిర్వహించిన సదాశయ ఫౌండేషన్.ప్రతినిధులుఈ సందర్భంగా నేత్ర దాతకు నివాళులు అర్పించి ఆమె కుటుంబ సభ్యులందరికి అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులుకీర్తిశేషులు కొక్కుల విజయ 3--6-26 రోజు గుండెపోటుతో మరణించగా వారి నేత్రాలను దానం చేసి ఇద్దరి అందులకు చూపును ప్రసాదించారుఈ సందర్భంగా సంస్కరణ సభకు వచ్చిన బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు అధ్యక్షులు మచ్చగిరి నరహరి గర్రెపల్లి వెంకటేశ్వర్లు డీలర్ నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించినారుఈ సందర్భంగా కుటుంబసభ్యులకుజ్ఞాపికనుఅందజేసి ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులుగర్రెపల్లి వెంకటేశ్వర్లు.ముస్త్యాల జగదీశ్వర్, చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్.వంగల రమేష్ మద్దెర్లసారంగపాణి యోగాసభ్యులందరూపాల్గొనినారు

# బాధిత బాలికకు మెరుగైన వైద్యం అందించాలి

- మహబూబాబాద్ జిల్లా రజక వృతిదారుల సంఘం కార్యదర్శి పున్నం సారయ్య




**తొర్రూరు : జూన్ 12 (ప్రజావాణి)**హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత బాలిక కుటుంబాన్ని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నాయకులు పరామర్శించి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా రజక వృతిదారుల సంఘం కార్యదర్శి పున్నం సారయ్య మాట్లాడుతూ...బాలికకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనకు బాధ్యుడైన నిందితుడిని వెంటనే రిమాండ్‌కు పంపించి, పోక్సో చట్టంతో పాటు హత్యాయత్నం/హత్య కేసులు నమోదు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత బాలిక భవిష్యత్ వైద్యం, పునరావాసం కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజాసంఘాలు, సామాజిక సంస్థలు తమ మద్దతును కొనసాగిస్తాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన సహాయ సహకారాలు అందించకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

# పీఎం పోషణ్ మధ్యాహ్న భోజనం పై అవగాహన సదస్సు.



**నసురుల్లాబాద్ జూన్ 12 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నస్రుల్లాబాద్ మండల విద్యాశాఖ అధికారి శ్రీ చందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలు పుణ్య ప్రారంభం అవుతున్నందుకు. వంట పాత్రలను శుభ్రం చేసుకోవాలని, వంటలు ఉపయోగించే పప్పు దినుసులు, నూనె వంటి కూరగాయలు సామాగ్రిని నాణ్యంతో కూడినవి వాడాలని ప్రభుత్వం సూచించిన మోను ప్రకారం ప్రతిరోజు ఆరని విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు,

# ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రమండలి ఆధ్వర్యంలో పెరిక కార్పొరేషన్ చైర్మన్ ఘన సన్మానం



**చిలుకూరు జూన్12(ప్రజావాణి):** చిలుకూరు మండల పరిధిలోని రామచంద్రానగర్ గ్రామంలో తొలి తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన దొంగరి వెంకటేశ్వర్లు (డీవీ)ని ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గెజిటెడు ప్రధానోపాధ్యాయులు వసుకుల రామారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఇట్టి కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రమండలి కీత.సత్యనారాయణ,రవి,సుందరి.సత్యనారాయణ, విజయభాస్కర్, సత్తురి.భిక్షం,పాయిలి శ్రీను,ఓంకారం, శ్రీరాం వెంకటేశ్వర్లు,ప్రత్యున్మ పాల్గోన్నారు.

# ధర్మారం గ్రామంలో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు -- చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి

**ప్రజావాణి జన్నారం** ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలం ధర్మారం గ్రామంలో రాత్రి సమయంలో పోలీసుల పెట్రోలింగ్ సక్రమంగా జరగకపోవడంతో పలు సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోని ప్రధాన రహదారులు మరియు బహిరంగ ప్రదేశాల్లో కొందరు వ్యక్తులు మద్యం సేవిస్తూ, ఖాళీ మద్యం సీసాలను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ విసిరివేస్తున్నారని స్థానికులు తెలిపారు. దీంతో రాత్రి వేళల్లో రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా, ప్రభుత్వ అనుమతి లేకుండానే గ్రామంలో బెల్టు షాపులు రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు యథావిధిగా కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఈ పరిస్థితుల కారణంగా గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాబట్టి సంబంధిత పోలీసు మరియు ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, రాత్రి పెట్రోలింగ్‌ను పెంచడంతో పాటు అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# భూసేకరణకు వ్యతిరేకంగా రైతుల ఆమరణ నిరాహార దీక్ష..



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూన్12:** పరిగి మండలం కాండ్లపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ కోసం చేపట్టిన 608 ఎకరాల భూసేకరణను నిరసిస్తూ, 78 రోజులుగా రైతుల ఆందోళన సర్పంచ్ పులిందర్,ఉపసర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో గ్రామస్థుల నిరాహార దీక్ష.అభివృద్ధి పేరుతో తమ పొట్టకొట్టొద్దని, భూసేకరణ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్.

# రక్షణ గోడలు లేక ప్రమాదకరంగా మారిన వంతెన



**ప్రజావాణి, ప్రతినిధి నక్క సునీల్ కుమార్ జూన్ 12:** సిర్పూర్(టి): మండలంలోని టోంకిని-పారిగాం గ్రామాల మధ్య ఉన్న వంతెన దశాబ్దకాలంగా సైడ్ వాల్స్ కూలిపోయి ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వంతెన ద్వారా ప్రతిరోజూ వందలాది మంది గ్రామస్తులు, రైతులు, విద్యార్థులు, వాహనదారులు రాకపోకలు సాగిస్తుండగా, భద్రతా ఏర్పాట్లు లేకపోవడం వల్ల ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకించి వర్షాకాలం ప్రారంభమైన తర్వాత పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతుందని స్థానికులు చెబుతున్నారు. ప్రాణహిత నదికి సంబంధించిన బ్యాక్‌వాటర్ ప్రభావంతో వంతెన పూర్తిగా నీటితో నిండిపోతుందని, ఆ సమయంలో సైడ్ వాల్స్ లేకపోవడం వల్ల వాహనాలు అదుపుతప్పి నీటిలో పడిపోయే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. రాత్రి వేళల్లో, భారీ వర్షాల సమయంలో వంతెనపై ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారుతోందని వారు అంటున్నారు. దాదాపు పదేళ్ల క్రితమే వంతెనకు ఇరువైపులా ఉన్న రక్షణ గోడలు కూలిపోయినప్పటికీ ఇప్పటి వరకు మరమ్మత్తులు చేపట్టలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని వారు వాపోతున్నారు.

# యోగా శిక్షణా కార్యక్రమం



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 12 (ప్రజావాణి)** యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా దేవస్థానం నిర్వహిస్తున్న యోగా శిక్షణా కార్యక్రమం గణేష్ ఫుడ్ కోర్టులో కొనసాగుతోంది. ఈ శిక్షణా కార్యక్రమాలు ఈ నెల 20 వరకు నిర్వహించబడుతున్నాయి. కాగా ఈనాటి శిక్షణా కార్యక్రమాలలో 155 మంది పాల్గొన్నారు. కార్యక్రమములో అందరిచేత సూర్యనమస్కారాలు, ప్రాణాయామం చేయించడం జరిగింది. అనంతరం పలు సూక్ష్మవ్యాయామాలు చేయించబడ్డాయి. చివరగా సాధకులచేత పలు యోగాసనాలు వేయించబడ్డాయి.

# సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిది

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నత్తి దశరథ్



**ప్రజావాణి జూన్ 12.** పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని కోర్పోల్ గ్రామంలో శుక్రవారం నాడు 19 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వివిధ నిరుపేదల కుటుంబ సభ్యులకు ఇలాంటి సీఎం సహాయ నిధి ఎంతగానో అవసరం పడుతుందని వారు అన్నారు నిరుపేదల సంక్షేమమే తమ కాంగ్రెస్ పార్టీ ప్రథమ లక్ష్యమని వారు కొనియాడారు అంతేకాకుండా నిరుపేదల పట్ల తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు వారికి అండగా నిలుస్తుందన్నారు ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చేయలేని పనులు కేవలం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే అన్ని వర్గాలకు సమాన న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వారు అన్నారు ఇకముందు కూడా తమ మంత్రి దామోదర రాజా నరసింహా ఆందోల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాల నే దృఢనిశ్చయంతో ఉన్నారని వారన్నారు ఆందోల్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తమ ఆందోల్ నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు తమ మంత్రివర్యులైన దామోదర్ రాజనర్సింహగారు ఎంతగానో కృషి చేస్తున్నారని వారు అన్నారు కావున ఎన్ని దుష్టశక్తులు తమ పార్టీపై అసత్య ఆరోపణలు చేసిన అభివృద్ధి పనులను మాత్రం ఆపలేరు అన్నారు కావున ఇప్పటికైనా అందరూ సహకరించి తమ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపే విధంగా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

- మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి: సీఐటీయూ





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 12:** గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎరవెల్లి ముత్యంరావు, జిల్లా అధ్యక్షుడు సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిపై భారంగా మారిన మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీల మేరకు పంచాయతీ సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలుగా అమలు చేయాలని కోరారు.ప్రతి నెల ఒకటో తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా వేతనాలు చెల్లించాలని, రెండో పీఆర్సీలో పంచాయతీ సిబ్బందిని చేర్చి ప్రత్యేక హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురైన కార్మికులకు రూ.20 లక్షల నష్టపరిహారం, మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశం కల్పించాలని కోరారు.అలాగే ప్రతి పంచాయతీ ఉద్యోగికి బీమా సౌకర్యం, మరణించిన కార్మికుల అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.30 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు.జిల్లాలోని అనేక గ్రామ పంచాయతీల్లో నాలుగు నుంచి ఐదు నెలల వేతన బకాయిలు ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల లచ్చయ్య, పైడిపల్లి నాగయ్య, జంగంపల్లి నరేష్, కునమల్ల అశోక్, రెడ్డిమల్ల నాగేశ్వర్, కోశాధికారి ఎండీ గౌసొద్దీన్, తిట్ల శ్రీనివాస్, ఆకుల నరేష్ తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం...

- హాజరైన విప్ ఐలయ్య, ఎంపీ చామల,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్, జిల్లా అధ్యక్షురాలు.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 12** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్స్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించిన మహిళా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి , యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ తదితరులు ముఖ్య అతిథులుగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి మరియు సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహిళల ఆర్థిక , సామాజిక అభ్యున్నతికి దోహద పడుతున్నాయని పేర్కొన్నారు. మహిళలు రాజకీయ , సామాజిక , ఆర్థిక రంగాల్లో మరింత ముందుకు రావాలని , కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మహిళా కాంగ్రెస్ కార్య కర్తలు చురుకైన పాత్ర పోషించాలని వారు పిలుపు నిచ్చారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం చేపడుతున్న కార్య క్రమాలను ప్రజలకు వివరించాలని,ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు. మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ , ఉపాధి అవకాశాలను కల్పిస్తోందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఎల్లప్పుడూ సముచిత స్థానం కల్పిస్తుందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మహిళలను మరింత సంఘటితం చేసి కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.

మహిళా రిజర్వేషన్ పేరుతో గొప్పలు చెప్పుకుంటున్న బీజేపీ , మహిళలకు నిజమైన రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. మహిళా సాధికారత గురించి మాట్లాడే బీజేపీ , కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అవకాశాన్ని రాజకీయ కుట్రల ద్వారా అడ్డుకోవడం మహిళల పట్ల వారి నిజమైన వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.

బీజేపీ ఇప్పటివరకు ఓట్ల దోపిడీకి పాల్పడిందని , ఇప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థలో సీట్ల దోపిడీకి కూడా ప్రయత్నిస్తోందని విమర్శించారు. మహిళలకు న్యాయం చేయాలంటే మాటలు కాదు , అవకాశాలు కల్పించాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా సాధికారతకు కట్టుబడి ఉందని , తెలంగాణలో మహిళల ఆర్థికాభివృద్ధి కోసం మహా లక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం , రూ. 500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కోట్లాది మంది మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు , ఇతర ఎన్నికల్లో మహిళలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో , ప్రతి వార్డులో మహిళలు చైతన్య వంతంగా పనిచేసి ఒక్క ఆడబిడ్డ ఓటు కూడా మిస్ కాకుండా చూసుకోవాలని సూచించారు. కొత్త కోడళ్ల పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ , కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ , కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని ఆదర్శంగా తీసుకుని మహిళలు సమాజ సేవలో, రాజకీయాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మహిళల అభివృద్ధి అంటే కుటుంబ అభివృద్ధి , "కుటుంబ అభివృద్ధి అంటే సమాజ అభివృద్ధి" అనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ మహిళల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. మహిళల ఐక్యతతో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సంక్షేమ కార్య క్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ నాయకులు , ప్రజా ప్రతినిధులు , వివిధ మండలాలు , గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరితంగా కొనసాగి పార్టీ కార్య క్రమాలపై విస్తృతంగా చర్చించారు.

# పెద్దపల్లి జిల్లా వాసికి ఎకనామిక్స్‌లో డాక్టరేట్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 12:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌కు చెందిన పడాల శ్రీనివాస్ గౌడ్ శాతవాహన విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పట్టా పొందారు. శాతవాహన విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ విభాగంలో ప్రొఫెసర్ వరప్రసాద్ పర్యవేక్షణలో శ్రీనివాస్ గౌడ్ "తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా వ్యవసాయ కూలీల సామాజిక-ఆర్థిక పరిస్థితులు సొసైలో ఏ కోనామి కండిషన్స్ అఫ్ అగ్రికల్చరల్ లబోరుర్స్ అఫ్ పెద్దపల్లి డిస్ట్రిక్ట్ ఇన్ తెలంగాణ స్టేట్ )" అనే అంశంపై పరిశోధన నిర్వహించారు. వ్యవసాయ కూలీల జీవన పరిస్థితులు, ఆదాయ వనరులు, ఉపాధి అవకాశాలు, సామాజిక-ఆర్థిక సవాళ్లపై సమగ్ర అధ్యయనం చేసి సిద్ధం చేసిన పరిశోధన గ్రంథానికి గుర్తింపుగా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.శ్రీనివాస్ గౌడ్ తన ప్రాథమిక, మాధ్యమిక విద్యను పెద్దపల్లి పట్టణంలోని ఇండియన్ మిషన్ హైస్కూల్‌లో అభ్యసించగా, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ విద్యను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ సాధించిన శ్రీనివాస్ గౌడ్‌ను స్నేహితులు, అధ్యాపకులు, మేధావులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.తన పరిశోధన విజయవంతంగా పూర్తికావడంలో సహకరించిన ప్రొఫెసర్ వరప్రసాద్‌తో పాటు శాతవాహన విశ్వవిద్యాలయం అధ్యాపకులకు శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణ నిఘా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యం కడప జిల్లా ఎస్పీ నచికేత్ షేల్కే విశ్వనాథ్





**వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ల (ప్రజావాణి జూన్ 12)** సర్కిల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నిఘా వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా కడప జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ నచికేత్ షేల్కే విశ్వనాథ్ చేతుల మీదుగా అధునాతన డ్రోన్ కెమెరాను గాల్లోకి ఎగురవేసి అధికారికంగా ప్రారంభించారు. స్మార్ట్ పోలీసింగ్‌లో మరో ముందడుగు: పోరుమామిళ్లలో డ్రోన్ నిఘాను ప్రారంభించిన కడప ఎస్పీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా కడప జిల్లా పోలీస్ శాఖ స్మార్ట్ పోలీసింగ్ వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం పోరుమామిళ్ల మండలం లోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక నిఘా కోసం కేటాయించిన అధునాతన డ్రోన్ కెమెరాను కడప జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తన చేతుల మీదుగా గాల్లోకి ఎగురవేసి, ఈ డ్రోన్ సర్వైలెన్స్ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిల్ ఎస్పీ ప్రకాష్ బాబు, మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ స్థానిక ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సీఐ ఆఫీస్ ప్రాంగణం నుండి డ్రోన్‌ను ఆపరేట్ చేస్తూ, దాని ద్వారా లభించే విజువల్స్ మరియు కంట్రోల్ సిస్టమ్‌ను ఎస్పీ స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అసాంఘిక కార్యకలాపాలపై గగనతల నిఘాఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. సమాజంలో నేరాల నియంత్రణకు, అసాంఘిక శక్తుల ఆటకట్టించడానికి సాంకేతికత ఎంతో దోహదపడుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా పోరుమామిళ్ల పరిసర ప్రాంతాల్లో గంజాయి రవాణా, జూదం, గుట్కా అమ్మకాలు, ఇసుక అక్రమ రవాణా వంటి అక్రమ కార్యకలాపాలపై ఇకనుంచి ఈ డ్రోన్ల ద్వారా డేగ కన్ను వేయనున్నట్లు తెలిపారు. మనుషులు వెళ్లలేని మారుమూల ప్రాంతాలు, దట్టమైన పొదలు లేదా గుట్టల వెనుక జరిగే తవ్వకాలు, అనుమానాస్పద కదలికలను ఈ డ్రోన్ కెమెరాలు ఇట్టే పసిగడతాయని ఆయన వివరించారు. ట్రాఫిక్ నియంత్రణ, పండుగ బందోబస్తుకు సైతం. కేవలం నేరాల గుర్తింపే కాకుండా, పట్టణంలో ట్రాఫిక్ సమస్యల నియంత్రణకు, పెద్ద ఎత్తున ప్రజలు గుమిగూడే పండుగలు, జాతరలు, మరియు రాజకీయ నిరసనల సమయంలో శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు ఈ డ్రోన్ ఎంతో ఉపయోగపడుతుందని ఎస్పీ పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో కమాండ్ కంట్రోల్ రూమ్‌కు ఈ డ్రోన్ ప్రత్యక్ష విజువల్స్ పంపడం ద్వారా త్వరితగతిన స్పందించి అవాంఛనీయ సంఘటనలను అరికట్టవచ్చని చెప్పారు. నేరస్థులకు గట్టి హెచ్చరిక పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో ఎవరైనా చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, ఈ డ్రోన్ నిఘా ద్వారా నిందితులను ఆధారాలతో సహా పట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజల భద్రతకు తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని, సాంకేతికతను జోడించి ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డ్రోన్ ఆపరేటింగ్ విధానాన్ని సిబ్బంది ఎస్పీ కి ప్రదర్శించి చూపగా, స్థానిక ప్రజలు మరియు వ్యాపారస్తులు పోలీస్ శాఖ తీసుకున్న ఈ హైటెక్ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ఇకపై పోరుమామిళ్ల ప్రాంతంలో నిఘా మరింత పటిష్టం కానుందని వెల్లడించాయి.

# గ్రామైక్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ



**పరకాల /నడికూడ,జూన్ 12(ప్రజా వాణి ):** మండలం ముస్త్యాలపల్లి గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘ సభ్యుల ఆర్థిక అభివృద్ధికి, శిక్షణ, నైపుణ్యానికి గ్రామైక్య సంఘ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామంలోని మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులుఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొట్ల శ్యామల, పంచాయతీ కార్యదర్శి డి. కరుణాదేవి, ఏఎంసి డైరెక్టర్ ఎం డి రంజాన్, ఫీల్డ్ అసిస్టెంట్ శీను, వివో అధ్యక్షురాలు సుజాత, వివోఏ విమల, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బోట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండచిలువ కలకలం

- సురక్షితంగా జూపార్క్‌కు తరలింపు



**పరకాల /ఆత్మకూరు జూన్ 12(ప్రజా వాణి ):** హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం ఆత్మకూరు గ్రామంలోని గుడెప్పాడ్ జాతీయ రహదారి సమీపంలో ఏడు అడుగుల పొడవున్న కొండచిలువ కనిపించడంతో స్థానికులు, వాహన దారులు భయాందోళనకు గురయ్యారు. రహదారిపై సంచరిస్తున్న కొండచిలువను గమనించిన గ్రామస్థులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న హన్మకొండ అటవీ శాఖ డిప్యూటీ రేంజర్ వై. కోటేశ్వర్ రావు, హన్మకొండ జూపార్క్ వాచర్ అశోక్, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యుడు మారపెల్లి సునీల్ సంఘటన స్థలానికి చేరుకుని కొండచిలువను సురక్షితంగా రెస్క్యూ చేసి జూపార్క్‌కు తరలించారు.ఈ సందర్భంగా డిప్యూటీ రేంజర్ వై. కోటేశ్వర్ రావు మాట్లాడుతూ కొండచిలువలు విషపూరితమైనవి కావని, సాధారణంగా మనుషులపై దాడి చేయవని తెలిపారు. కొండచిలువలు కనిపించినప్పుడు వాటిని ఇబ్బంది పెట్టకుండా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.కొండచిలువను చంపితే ఏడేళ్ల వరకు జైలు వన్యప్రాణి సంరక్షణ చట్టం--1972 ప్రకారం కొండచిలువలను చంపడం, గాయపరచడం లేదా వేధించడం శిక్షార్హమైన నేరమని అధికారులు హెచ్చరించారు. నేరం రుజువైతే ఏడేళ్ల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించే అవకాశం ఉందని తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు

# మహిళల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలి: ఐద్వా (AIDWA) డిమాండ్

**ముదిగొండ జూన్ 12 ప్రజావాణి ప్రతినిధి** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సమస్యలను తక్షణమే పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని ఐద్వా (AIDWA) మహిళా సంఘం ముదిగొండ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఐద్వా ప్రతినిధులు ముదిగొండ తహసిల్దార్ రవి కుమార్ కి శుక్రవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకురాళ్లు పద్మ,అరుణ మాట్లాడుతూ, దేశంలో మరియు రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న పలు తీవ్రమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలపై అణిచివేత, హింస పెరిగిపోతున్నాయని, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం సరైన పథకాలు అమలు చేయడం లేదని వారు విమర్శించారు.



ముఖ్యమైన డిమాండ్లు:

రేషన్ సరుకులు: రేషన్ షాపుల ద్వారా ప్రతి నెలా విధిగా 14 రకాల నిత్యావసర సరుకులను పేదలకు సరఫరా చేయాలి.

నెలవారీ భత్యం: ప్రతి మహిళకు నెలకు ?2500 ఆర్థిక సహాయం (జీవన భత్యం) అందించాలి.

గ్యాస్ ధరల తగ్గింపు: విపరీతంగా పెరిగిన వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించి, మహిళలకు అందుబాటులోకి తీసుకురావాలి.

మహిళలపై దాడుల అరికట్టడం: సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను, అన్యాయాలను అరికట్టి, వారికి పూర్తి రక్షణ కల్పించేలా కఠినమైన చర్యలు తీసుకోవాలి.

మహిళల న్యాయమైన ఈ డిమాండ్లను ప్రభుత్వం స్పందించి పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు కె. అరుణ, పి. పద్మావతి,సిహెచ్. పార్వతి, బి. భద్రమ్మ, ఆర్. రేణుక, ఎ. ఉమ, టి. సంక్రాంతి, వి. శైలజ, కె. సీతారాములు, ఎమ్. నవీన,కనపర్తి అనూష ,మల్ల విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

- దాసరి ప్రశాంత్ రెడ్డి



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 12** పెద్దపల్లి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాశిపాక వాసు నటరాజ్ (నట్టు) జన్మదిన సందర్భంగా శుక్రవారం కేక్ కట్ చేసి వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు బీఆర్ఎస్ నాయకుడు దాసరి ప్రశాంత్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాసు మరియు నటరాజ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ అభివృద్ధికి వారు చేస్తున్న సేవలు మరింత కొనసాగాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, నాయకులు పెంచల శ్రీధర్, నాంసాని సురేష్‌బాబు, పల్లె మధు, ఆదిల్, అతిక్, జక్కుల శ్రీకాంత్, ప్రేమ్‌కుమార్, కుక్క మనోజ్ తదితరులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువు మాదారం చెరువులో చేపల వేటకు రంగం సిద్ధం...?

- ఉచిత చేప పిల్లలు పథకానికి తూట్లు..?
- కాంట్రాక్టర్ అవతారం ఎత్తిన అధ్యక్షుడు...?
- 100 రూపాయల సంతకానికి చేపల వేట కొనసాగించాలట..?
- లబోదిబో మంటున్న మత్స్యకారులు
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం...1










**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లాలో ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి తెలంగాణ రాష్ట్రం వరకు మత్స్య సొసైటీలు పెట్టుబడుదారులు దళారులు బ్రోకర్లు ఏజెంట్ల కబంధ హస్తాలలో బందీగా మారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు మత్స్యకారులకు దక్కటం లేదనే ఆరోపణలు విమర్శలు ఉన్నాయి. మత్స్యకారుల సంక్షేమానికి గత ప్రభుత్వ హయాం నుండి నేటి ప్రజా ప్రభుత్వ హయాంవరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుపుతూ కోట్లాది రూపాయలు ప్రతి ఏడాది ఖర్చు చేస్తున్న నేపథ్యం. అవినీతికి అలవాటు పడిన కొందరు అధికారులు కాంట్రాక్టర్లు ఏజెంట్లు ఆయా సంఘాల పాలకవర్గాల బాధ్యులు అవినీతికి అక్రమాలకు పాల్పడడంతో మత్స్యకారులకు చెందాల్సిన హక్కులు సంక్షేమ పథకాలు దక్కటం లేదనే ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. మన ప్రజావాణి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రతినిధి సేకరించిన సమాచారం మేరకు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం సహజదా మత్స్య సొసైటీలో గత కొన్ని సంవత్సరాలుగా దళారి వ్యవస్థ రాజ్యమేలుతున్నట్లు స్థానిక చెరువు మాదారం రాయి గూడెం రాజారాంపేటమత్స్యకారులు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని ఆయా సొసైటీల పరిధిలో లోపాయి కారీగాం(ప్రైవేటు) ఒప్పందాలు చేసుకొని చేప పిల్లలు చెరువుల్లో వదిలే సందర్భంలో మత్స్యకారులకు నగదును అందజేయటం ఆనవాయితీగా తిరుగుతోందని ఆ తరువాత చేపల వేట కొనసాగించే క్రమంలో మార్చి ఏప్రిల్ మే నెలలో మరో విడత నగదును అందజేస్తారని విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. కాగా గత జూన్ నెలలో చెరువు మాదారం చెరువులో ప్రభుత్వం ఇచ్చే ఉచిత చేప పిల్లలు వదిలారు. అనంతరం ఇటీవల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేపల వేట కొనసాగించేందుకు చెరువు మాదారం చెరువు నుండి నీరును తొలగించినట్లు పలువురు మత్స్యకారులు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చెరువు మాదారం మత్స్య సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించి చేపల వేట కొనసాగించేందుకు సదరు అధ్యక్షుడు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా మెజార్టీ సభ్యులు అందుకు భిన్నంగా వ్యవహరించడంతో సమావేశం రసా బసాగా మారిందని తెలిసింది. ప్రధానంగా చెరువు మాదారం మత్స్య సొసైటీలో చెరువు మాదారం రాజరాంపేట రాయి గూడెం మంగాపురం తండా చిన్నతండ గ్రామాలకు చెందిన మత్స్యకారులకు సభ్యత్వాలు ఉన్నట్లు ఆ మేరకు కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. మెజార్టీ సభ్యులు ఆమోదం లేకుండా పాలకవర్గంలోని కొందరు అధ్యక్షుడు ఏకపక్షంగా ఫిషింగ్ ఆర్డర్ తెచ్చాం.. చేపల వేట కొనసాగిస్తామంటూ సంతకాలు చేస్తే 100 రూపాయలు చెల్లిస్తాం అంటూ తెలపడంతో మత్స్యకారులు తీవ్ర అసహనం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి నాణ్యత కలిగిన ఉచిత చేప పిల్లలు తెలంగాణ వ్యాప్తంగా పంపిణీ చేసి ఆయా సొసైటీల పరిధిలో ఉన్న చెరువులు కుంటల్లో వదులుకొని జీవనోపాధి పొందేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుండగా కొందరు అవినీతి అధికారుల అండదండలతో మత్స్యకారుల జీవనోపాధిని హక్కులను భంగం వాటిల్లే టట్లు చేస్తున్నప్పటికీ సంబంధిత జిల్లా అధికారుల్లో చలనం లేకపోవడం విశేషం.. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు స్పందించి చెరువు మాదారం మత్స్య సొసైటీ పరిధిలోని మత్స్యకారులకు న్యాయం చేయాలని పలువురు మత్స్యకారులు కోరుతున్నారు. ఇంతకీ ఆగిన వారసత్వ సభ్యత్వాల సంగతి ఏంటో.. లిస్టులో ఉండి మాయమైన పేర్ల మాయాజాలంపై ... మత్స్యకారుడు కాంట్రాక్టర్ గా అవతారం ఎత్తవచ్చా ప్రభుత్వ నిబంధనలు ఏం చెబుతున్నాయి..అధికారుల వివరణతో సమగ్ర కథనం..2లో వేసి చూడండి...!

# గానుగ బండ గ్రామంలోని అంబేద్కర్ మహిళా డప్పు బృందానికి అండగా పిల్లుట్ల రఘు

- మహిళల కళలు ప్రోత్సహిస్తూ వారికి 20 వేల రూపాయలు విలువ చేసే 30 సెట్ల గజ్జెలు అందజేత



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 12** గరిడ పల్లి మండలం గానుగ బండ గ్రామంలోని అంబేద్కర్ మహిళా డప్పు కళాకారులు 30 మంది సభ్యుల బృందానికి గజ్జెలను అందజేసిన హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు పిల్లుట్ల రఘు. మహిళల కళా ప్రతిభను ప్రోత్సహిస్తూ, జానపద కళల పరిరక్షణకు తన వంతు సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా డప్పు కళాకారిణులు రఘు కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మధ్య ఉండి వారి అవసరాలను గుర్తిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండెపంగు గురవయ్య, నందిపాటి చిన్న కాషాయ, కుర్రి శ్రీను, మంగళంపల్లి బ్రహ్మం, కోట సైదులు, ముళ్ళ వెంకన్న, ముళ్ళ గోపాల కృష్ణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ అంశంపై సమీక్షా సమావేశం నిర్వహించిన

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జూన్ 12:** శుక్రవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు కే.శివకుమార్ నాయుడు,ఐ ఎ ఎస్,కమిషనర్,ర్ డర్ లా హైదరాబాద్ గార్లతో కలిసి సమావేశము నిర్వహించారు జిల్లాలో చేపట్టనున్న అభివృద్ధి పనులు,ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ మరియు కమిషనర్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భూసేకరణ పనుల పురోగతి,భూ యజమానులకు చెల్లించాల్సిన పరిహారం,పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారులు చర్చించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా,వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.భూ యజమానుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తూ, ప్రాజెక్టుల అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఫేజ్ -2 వికారాబాద్ జిల్లా గ్రావిటి కెనాల్ 1,2,3 బొంరాస్ పెట్,దుద్యాల్,కోడంగల్,దౌల్తాబాద్ మండలాలలో 1413 ఎకరాల భూ సేకరణ జరగాల్సి ఉండగా ఇప్పటివరకు 1090 ఎకరాలకు ప్రతి పాదనలు ఇవ్వడం జరిగిందన్నారు .ఇంకా 323 ఎకరాలకు ప్రతి పాదనలు ఇవ్వాల్సి ఉందన్నారు.ఇర్రిగేషన్,మరియు రెవెన్యూ సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.భూ సేకరణ ప్రభుత్వ నిభందనల ప్రకారము వంద శాతం పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు.పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించి ప్రాజెక్టు పనులు నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటా చారి,డి ఆర్ ఓ అనిత,ఇర్రిగేషన్ ఎస్ ఇ శ్రీధర్,ఇ ఇ సులేమాన్,సెక్షన్ సుపరింతెన్దేంట్ నఫీజ్ ఫాతిమ,తహసిల్దార్లు రాంబాబు,కిషన్,వెంకట స్వామి, డి ఇ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో ప్రభుత్వ పాఠశాల నూతన ప్రవేశాల అవగాహన కార్యక్రమం

**మంథని నియోజక వర్గం, జూన్ 12, ప్రజావాణి:** ఖానాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో నూతన ప్రవేశాలను ప్రోత్సహించేందుకు ప్రధానోపాధ్యాయులు వేణు సాగర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి గ్రామ ప్రజలకు వివరించి, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య, బాస అశోక్, వీఓఏ పుట్ట రవల్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నర్ర సుకన్య, ఆశా కార్యకర్తలు జంజర్ల రాజేశ్వరి, దాసరి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు “మన సర్కార్ బడే ముద్దు -- ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలి” అని పిలుపునిచ్చారు.



# పూరీ మార్క్... స్లమ్ డాగ్ టీజర్



డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'స్లమ్‌డాగ్ -33 టెంపుల్ రోడ్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేసింది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ రాగా, తాజాగా చిత్రయూనిట్ ఈ టీజర్ వెనుక ఉన్న కష్టాన్ని, షూటింగ్ ఆసక్తికర విశేషాలను చూపిస్తూ ఒక పవర్‌ఫుల్ 'టీజర్ మేకింగ్ వీడియో'ను విడుదల చేసింది. ఈ మేకింగ్ వీడియోలో దర్శకుడు పూరి జగన్నాథ్ తనదైన మార్క్ స్టైల్‌లో సీన్లను ఎంత అద్భుతంగా డిజైన్ చేశారో స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా విజయ్ సేతుపతి ఒక యాచకుడి పాత్రలో విలక్షణమైన గెటప్, విభిన్నమైన డైలాగ్ డెలివరీ, మరియు యాక్షన్ సీక్వెన్స్ కోసం పడిన శ్రమ ఈ వీడియోలో ప్రధాన హైలైట్‌గా నిలిచింది. ఈ చిత్రం సమాజంలో మనం చూసే యాచకుల వెనుక ఉండే కొన్ని నిజమైన సంఘటనలు మరియు బలమైన ఎమోషన్స్ ఆధారంగా తెరకెక్కుతోందని పూరి జగన్నాథ్ వివరించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ నటి టబు ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తుండగా, హీరోయిన్‌గా సంయుక్త.. కన్నడ నటుడు దునియా విజయ్ విలన్ రోల్‌లో కనిపించ బోతున్నారు.

--------

# మాటే పాటయితే..సింగీతం తరహా మూవీ

## సింగ్ గీతంతో కొత్తగా ఆలోచించిన దర్శకుడు

94ఏండ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన ఫాంటసీ కామెడీ మ్యూజికల్ ఫిల్మ్ 'సింగ్ గీతం'. మాటల్లేకుండా 'పుష్పక విమానం' వంటి గొప్ప క్లాసిక్‌ని తెరకెక్కించిన సింగీతం.. 'మాటలే పాటలైతే' అని కాన్సెప్ట్‌తో ఈ సినిమా రూపొందించారని తెలియగానే, ప్రేక్షకుల్లో ఈ సినిమాపై ఆసక్తి మొదలైంది. పైగా ప్రతిష్టాత్మక వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మించడం, సింగీతం విజన్‌కి నాగ్ అశ్విన్ మేకింగ్ తోడవ్వడంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. కథలోకి వెళితే..ప్పుడే జైలు నుంచి విడుదలైన ప్రతాప్(ఆయాన్) తన తండ్రి తన పేరు రాసిన ఆస్తిని దక్కించుకునేందుకు అగ్రిమెంట్ పేపర్లను తీసుకొని కుబేరపురం గ్రామానికి వెళ్తాడు. అదో మిస్టీరియస్ విలేజ్. అక్కడ ఓ కొండ ఉంటుంది. ఆ కొండలో కుబేరుడి గుహ కూడా ఉంటుంది. ఆ ప్రాంత జనం కుబేరుడ్ని పూజిస్తుంటారు. ఎడారిని తలపించేలా ఉన్న ఆ ఊరిలో ఒకేఒక భారీ వృక్షం ఉంటుంది. ఆ చెట్టంటే ప్రాణం ఇచ్చే గౌరీ(అహల్య)ని కలుసుకుంటాడు ప్రతాప్. ఆమె ద్వారా సెల్ఫిష్ మైనింగ్ బిజినెస్ విమెన్ రేణు(షాలిని)ని కలుస్తాడు. ఆ ప్రాంతమంతా బంగారు గని అని రేణు మాటల ద్వారా తనకు అర్థమవుతుంది. రేణు, ఆమె తండ్రి(బెనర్జీ) ఇద్దరూ కలిసి తన పేరున్న స్థలంలో కూడా మైనింగ్ జరిపి, అక్కడున్న బంగారాన్ని కూడా దోచుకోవాలని చూస్తున్నారనే విషయం ప్రతాప్‌కి తెలుస్తుంది. ఉన్నట్టుండి భాగస్తుడైన ప్రతాప్ రావడంతో, చేసేది లేక రేణు, రేణు తండ్రి తమ వ్యాపారంలో ప్రతాప్‌ని కూడా భాగస్తుడిగా




చేర్చుకుంటారు. అప్పటికే ఆ ప్రాంతం అంతా మైనింగ్ జరిపేసి ఉంటుంది. ఒక్క వృక్షం ఉన్న ప్లేస్‌లో మాత్రం మైనింగ్ జరిగి ఉండదు. దాంతో అక్కడ మైనింగ్ చేద్దామని ప్రతాప్ సూచించడంతో, అహల్య వద్దని వారిస్తున్నా, ఆ భారీ వృక్షాన్ని కూలగొడతారు. దీంతో గౌరీ తీవ్ర మనస్తానికి గురవుతుంది. ఆ బాధలోనే అనుకోకుండా కుబేర గుహలోకి వెళ్తుంది. ఊహించని విధంగా ఆ ఊరి జనమందరికీ మాట కాస్తా పాటై కూర్చుంటుంది. అందరూ నిజాలు చెప్పేస్తుంటారు. మాటను పాటలా పాడుతూ అంతా విచిత్రంగా, విడ్డూరంగా ఫీలవుతుంటారు? ఆ జనానికి మళ్లీ మాట ఎలా వచ్చింది? కుబేరుడి శాపం వల్ల ఆ ప్రాంతంలో ఎలాంటి పరిణామాలు తలెత్తాయి? అనేది మిగతా కథ. సింగీతం శ్రీనివాసరావు అంటేనే ఓ ప్రయోగశాల. మాటే పాటైతే అంటూ మరో కొత్త ప్రయోగానికి తెర లేపుతూ చేసిన ప్రయత్నమే ఈ సినిమా. ఇది అన్ని సినిమాల్లాంటి సినిమా కాదు. నాగ్ అశ్విన్ చెప్పినట్టు ఇలాంటి సినిమాను ప్రపంచం నిజంగానే చూడలేదు. అది నిజంగా వందశాతం నిజం. అసలు ఇలాంటి ఆలోచన రావడమే నిజంగా గొప్ప విషయం. ఈ విభిన్నమైన కథ ద్వారా చాలా గొప్ప విషయాలను స్పృశించారు సింగీతం. పచ్చని చెట్టు బంగారం కంటే మిన్న అనే సందేశం ఈ సినిమాతో ఆయనిచ్చారు. పర్యావరణం గొప్ప తనాన్ని తెలిపేలా ఈ సినిమా తీశారు. సింగీతం విజన్‌ని, తెరపైకి తెచ్చేందుకు నాగ్ అశ్విన్ పడిన కష్టం అణువణువునా కనిపించింది. ఈ ప్రయోగం జనానికి ఎక్కితే, ఇది కచ్చితంగా మరో గొప్ప ప్రయత్నం అవుతుందని చెప్పక తప్పదు.

. ప్రయోగాత్మక చిత్రాలు ఇష్టపడే వాళ్లకు 'సింగ్ గీతం' కచ్చితంగా కొత్త అనుభూతిని ఇస్తుంది.



# నానీ మూవీలో రుక్మిణీ వసంత్

సప్త సాగరాలు దాటి', 'కాంతార 2' లాంటి విజయవంతమైన చిత్రాలతో దక్షిణాదిలోనే కాక ఉత్తరాదిలోనూ మంచి గుర్తింపు తెచ్చుకుంది నటి రుక్మిణీ వసంత్. ప్రస్తుతం ఆమె చేతుల్లో యశ్ 'టాక్సిక్', ఎన్టీఆర్ 'డ్రాగన్' లాంటి భారీ చిత్రాలున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడామె తెలుగులో మరో కొత్త కబురు వినిపించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. కథానాయకుడు నాని సొంత నిర్మాణ సంస్థ వాల్‌పోస్టర్ సినిమా పతాకంపై నిర్మించనున్న ఓ కొత్త చిత్రం కోసం ఆమెను నాయికగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీన్ని 'దండోరా' ఫేమ్ మురళీకాంత్ తెరకెక్కించనున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. ప్రధాన నటుడు ఖరారు కాగానే ఈ సినిమాని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉదని సమాచారం.

---------

# కిరణ్ అబ్బవరం కెఎ 13

## సొంత బ్యానర్‌పై దర్శకత్వ బాధ్యతలు



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం తన కెరీర్‌లో సరికొత్త అడుగు వేస్తూ, సరికొత్త ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న 13వ చిత్రానికి 'కెఎ13' అనే వర్కింగ్ టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమాకు సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ శనివారం నుంచి అధికారికంగా ప్రారంభం కాబోతున్నట్లు చిత్ర బృందం ఒక ఆసక్తికరమైన పోస్టర్ ద్వారా ప్రకటించింది. అయితే ఈ చిత్రానికి ఒక ప్రత్యేకత ఉంది. కిరణ్ అబ్బవరం కేవలం హీరోగానే కాకుండా, ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను కూడా స్వయంగా ఆయనే చేపట్టడం విశేషం. దర్శకుడిగా ఆయనకు ఇది సరికొత్త ప్రయాణం కానుంది. జాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సుధాకర్ చాగంటి ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఒక లాడ్జ్ లేదా హోటల్ రిసెప్షన్ డెస్క్‌పై ఉండే బెల్‌ను నొక్కుతున్నట్లుగా ఉన్న ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ పోస్టర్ చూస్తుంటే, కిరణ్ అబ్బవరం ఈసారి ఒక విభిన్నమైన కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సస్పెన్స్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు స్పష్టమవుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన పూర్తి వివరాలు, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు.

# జైలర్-2లో గెస్ట్ పాత్రలో హృత్రిక్ ?

సూపర్‌స్టార్ రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా యాక్షన్ డ్రామా 'జైలర్ 2'. దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కి సంబంధించి ఒక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. ఈ సినిమాలో మొదట బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడని గతంలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ఈ సినిమాలో ఒక పవర్‌ఫుల్ అండ్ ఇంటెన్స్ కామియో రోల్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. గతంలో రజినీకాంత్, హృతిక్ రోషన్ కలిసి నటించిన 'భగవాన్ దాదా' (1986) చిత్రం తర్వాత, దాదాపు 40 సంవత్సరాల అనంతరం వీరిద్దరూ కలిసి మళ్లీ ఒకే స్క్రీన్‌పై కనిపించబోతున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌కి సంబంధించిన కొన్ని కీలకమైన సన్నివేశాలను జూన్ 22, 23 తేదీల్లో చెన్నైలో ప్రత్యేకంగా వేసిన సెట్స్‌లో భారీ ఎత్తున చిత్రీకరించనున్నట్లు ఇండస్ట్రీ టాక్. ఈ మైండ్ బ్లోయింగ్ క్రేజీ అప్‌డేట్ ఇటు సౌత్ ఇండస్ట్రీతో పాటు అటు నార్త్ ప్రేక్షకుల్లోనూ సినిమాపై ఉన్న అంచనాలను ఒక్కసారిగా స్కై హైకి తీసుకెళ్లింది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, ఎస్.జె.సూర్య, మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, సీనియర్ నటి రమ్యకృష్ణ, మిర్నా మీనన్, హాస్య నటుడు యోగి బాబు వంటి భారీ తారాగణం నటిస్తున్నారు. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తుండగా, ఈ ఏడాది చివర్లోనే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



# మా ఇంటి బంగారం సమంత కోసం వెయిటింగ్

మా ఇంటి బంగారం' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి సమంత. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాని నందినీ రెడ్డి తెరకెక్కించారు. ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై రాజ్ నిడిమోరు, సమంత, హిమాంక్ దువ్వూరు నిర్మించారు. దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈ నెల 19న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఇది సెన్సార్ పనులు పూర్తి చేసుకుని యూఏ సర్టిఫికెట్‌ను అందుకుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం సామాజిక మాధ్యమాల ద్వారా ప్రకటించింది. 'కుటుంబ భావోద్వేగాలతో నిండిన యాక్షన్ చిత్రమిది. ప్రేక్షకులు పెట్టే డబ్బులకు.. వెచ్చించే సమయానికి.. అన్నింటికీ న్యాయం చేసేలా ఉంటుంది' అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: సంతోష్ నారాయణన్, ఛాయాగ్రహణం: ఓం ప్రకాశ్.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com